మేడమీదకు పోర్టదనము, కాపరికలకు
నూర్జహాన్
హెయిరాయిల్సు
*సెంటెడ్ కిష్టాయిల్
*ఆయిల్ హెయిరాయిల్సు *సెంటెడ్ కోకోనట్ ఆయిల్స్
నూర్జహాన్ సెంట్సు కంపెనీ పిఠాపురం వారి తయారీలు

303246

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO 506 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 56. సంచిక 345

అందరికీ ఆరోగ్యం!
నారసింహతైలం — ఇది మీగడతో కలిపి పిల్లలకు పట్టిన పిమ్మట పాలమీద పడకుండా కాపాడుతుంది. పాలు పుష్టిని కలిగించును. రూ. 1-50
అపస్మారము, గర్భవాయువు, మిలంబువికము, పారిరి కాలదోషము కలుగు జబ్బులకు ఉపశమనం కలిగించును. రూ. 1-75
గంధకరసాయనం — పక్షవాతము, కీళ్ల నొప్పులు, వాతము, వాయువు, ఎముకలు, నరములు, కండరాలు, మూత్రపిండాలు, మూత్రనాళము, పురుషాంగము, వీర్యకణాలు, వీర్యము, వీర్యస్కలనము, నపుంసకత్వము, మధుమేహము, ఆస్తమా, ఉబ్బసము, ఆయాసము, దగ్గు, జలుబు, పిప్పళ్ళ వాతము, ఆమవాతము, వాతరక్తము, పక్షవాతము, పాదవాతము, పాదనొప్పులు, పాదవాపు, పాదపగుళ్ళు, పాదగజ్జి, పాదతామర, పాదపుండ్లు, పాదగడ్డలు, పాదవ్రణములు, పాదశోథ, పాదదాహము, పాదమంట, పాదతిమిరము, పాదశీతము, పాదస్తంభము, పాదకీలలు, పాదకీలలు, పాదకీలలు

ఆంధ్ర పవిత్ర
వారపత్రిక చదవండి

సహాయము పొందగలి

మీకుఉద్యోగము సంపాదించుకొనుటలో మేము ఉచితముగా సహాయము చేయుదుము. వివరములకు 50 పై. M. O. పంపండి.
HAPPY BUREAU
A. T. Agraharam, Guntur—4.

కావలెను

గిద్దలూరులోని హైస్కూలు పాటశాలలో భాయపడ్డిన పోస్టులో పనిచేయుటకు అవివాహితయగు పెకండరీగ్రేడు ఉపాధ్యాయిని కావలెను. ఉచిత వసతి సౌకర్యములు కలవు. వ్యక్తిస్వాతంత్ర్యంగల ఉపాధ్యాయినిలు ధరకాస్తు పెట్టుకొనవలెను.
బాక్సు నెం 620
C/O ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

పత్రిక

"తెలుగు" ప్రజాపత్రిక. ఉగాది సంచిక నేడేవెలువడింది. ఏజంట్లు, కాపీలకు వెంటనే వ్రాయవలెను. అన్ని ముఖ్యపట్టణాలలోను నెలజీతంపై మా ప్రతినిధులుగా పనిచేయుటకు పలుకుబడిగల ఉత్సాహవంతులైన యువకులు కావలెను. వెంటనే దరఖాస్తులు పంపండి. మేనేజరు, "తెలుగు",
19, బ్రిడియన్ వీధి, మద్రాసు—1.

టెలివిజన్ టైపు ట్రాన్సిస్టర్
1K-27 టెలివిజన్ టైపు 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ ఇప్పుడుఇండియాలో అబ్బిస్తున్నది. నలభయిరు. 15 వంతువసూలించిపంపవచ్చును. ప్రత్యేగామాపికి సంగతం. ఫోటోతోసంగీతాన్నివినిపించండి వండి
JAYES (India) (APT)
P. B. 1473, Delhi-6.

ఆంధ్రా యూనివర్శిటీ
ప్రకటన

తువాగల బి. ఇడి. డిగ్రీ పరీక్షకు హాజరు పార్టు I (ప్రాథమికపరీక్ష) తెలియజేయుటకు దేనేమంగా ముగా పాలుందీ చేయడమైనది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసియున్న అభ్యర్థులు పరీక్ష ప్రారంభమునకు ఎనిమిది రోజులు ముందుగా ఆయా కేంద్రముల వీఫ్ సూపరింటెండెంట్లనుండి తమ హాల్ టికెట్లు స్వయంగా తీసుకొనవలెను.
పార్టు I(ప్రాథమిక పరీక్ష) 30—4—69.
(జె ఆర్డర్)
ఎస్. సుబ్బారావు,
యూనివర్శిటీ ఆఫీసు వాల్తేరు. } కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్స్.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
ప్రకటన నెం. 30(1968-69)

నవరి రిక్రూట్‌మెంటుద్వారా ఆంధ్రప్రదేశ్ అనిమల్ హస్బెండరీ సర్వీసులందు అసిస్టెంటు డైరాజిస్టును నియమించుటకై 19—4—1969 తేదీ సా: 5 గంటలవరకు దరఖాస్తులు కోరబడుచున్నది.

అర్హతలు: ఈ క్రింద తెలుపబడిన (ఇండియా లేక విదేశ) అరహతలు లేక వానికి సమానమైన అరహతలు పొందియుండవలెను. (i) వెటరినరి సైన్సు నందు మాస్టర్స్ డిగ్రీ నరియు డైరాజీ లేక బాక్టీరియాలజీ నందు స్పెషలైజేషన్, ఇండియాలోని ఏ యూనివర్శిటీనందిగాని పొందియుండవలెను. (ii) పశువుల డైరీ లేక బాక్టీరియల్ రోగములందు మూడు యేండ్లకాలము పరిశోధనచేసిన అనుభవము, దానికి లుంగుణముగా ప్రచురించిన వ్యాసములు.

గమనిక: పశువుల డైరీ పరిశోధనలో ఆధునిక పద్ధతులయందు ప్రవేశముగల అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడగలదు.

వయస్సు: తేది 1—7—1969నాటికి 18 ఏండ్లకు పైన నరియు 30 ఏండ్లకు లోపుగనున్నవయస్సు వుండవలెను. హెచ్చువయోపరిమితులు విషయములో మినహాయింపులు పొందగల వ్యక్తుల పద్దములు కమిషన్‌వారి "అభ్యర్థులకు సలహాలు మరియు లోపస్పష్టంగా తెలుపబడినవి" లో స్పష్టంగా తెలుపబడి యున్నది.

జీతము: రు. 350—25—600—30—750.

పూర్తి వివరములు మరియు దరఖాస్తు ఫారము కావలసినవారు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్ వారినుండి ఉద్యోగపుపేరు తెలుపులూ లభ్యపరచి పంపేలాగుపన్నుచు. ఆ అభ్యర్థనతో పాటు 12—3—1969 తేదీన లేక అటుతరువాత అగ్రిమెంటు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్‌వారికి చెల్లింపబడునట్లుగా రూ. 1/— క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా మరియు 25 పైసలస్టాంపు అంటించిన స్వంత చిరునామాగల 25cm×10cm సైజుగల కవరునున్ను జతపర్చి పంపవలెను. మరియు కవరుమీద ఉద్యోగంపేరును, ప్రకటన నెంబరును, తేది (వ్రాయవలెను. పరిశీలించబడవు.

ప్రత్యేక తెలంగాణ ఉద్యమం

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఆందోళన

ముఖ్యమంత్రితో చర్చలకు విరమణ

న్యూఢిల్లీ, మార్చి 21:

ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక తెలంగాణా ఆందోళన కొనసాగడంవల్ల కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు విచారం వ్యక్తపరచినట్లు తెలుస్తున్నది.

తెలంగాణా ఆందోళనను పురస్కరించుకుని అల్లర్లు జరగడంవల్ల, రాజకీయ పెడదోరణులవల్ల పార్లమెంటరీబోర్డు కలత చెందుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఐక్యతకు హానికలుగనివిధంగా పరిస్థితిని చక్కదిద్దడానికి తగుచర్యలు గైకొనడం అవసరమని అభిప్రాయపడింది.

వచ్చే నెలరోజులలో ఇక్కడకు రానున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో అభివృద్ధియాలపై కూలంకషంగా చర్చించాలని పార్లమెంటరీబోర్డు నిర్ణయించింది.

అంతకుముందు ఆంధ్ర ఎం. పీల ప్రతినిధివర్గం ఒకటి ప్రధానమంత్రిని కలుసుకుని రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితిని వివరించారు.

అమలాపురంలో 144వ సెక్షన్

రెండు వర్గాల మధ్య కొట్లాట ఫలితం

అమలాపురం, మార్చి 21: రెండు వర్గాల వారిమధ్య సంభవించిన సంఘర్షణను పురస్కరించుకుని మొన్నటి పట్టణంలో 144 వ సెక్షన్ క్రింద ఉత్తర్వులు జారీఅయ్యాయి.

18వతేదీరాత్రి వై. మల్లేశ్వరరావు అనే విద్యార్థి కళాశాల ఉత్సవాలకు హాజరై తిరిగి వస్తుండగా నేరాపరధ్యానికి చెందిన కొందరు విద్యార్థులు దారిదాటి అతణ్ణి కొట్టారని చెప్పబడుతోంది.

ఈ సంఘటన ఫలితంగా పట్టణంలో అల్లర్లు జరుగవచ్చుననే అనుమానంతో రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ బి. రామారావు ఉభయవర్గాల నాయకులను మొన్నటి రాత్రిగా విజ్ఞప్తి చేశారనీ, కారణిని కాపాడవలసిందుకుగాను కృషి చేయగలమని హామీనిచ్చారని తెలిసింది. కారుకూడా దెబ్బతిన్నది.

విద్యార్థి మల్లేశ్వరరావును, గాయపడిన మరికొందరిని ఇరువురును ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. వారు కోలుకొంటున్నారనీ సమాచారం ఏమీలేదనీ తెలిసింది. దెబ్బలు తగిలినవారిలో శ్రీయుతులు కె. సూర్యనారాయణ (మున్సిపల్ వైస్—చైర్మన్) ఎస్. శ్రీరామమూర్తి (మున్సిపల్ కౌన్సిలర్), కె. చిట్టయ్య, డి. నాగేశ్వరరావు (స్త్రీడిలు), కె. నారాయణరావు (స్త్రీడిలు), టి. వాసుదేవరావు ఉన్నారు.

పట్టణంలో 15 రోజులపాటు 144 వ సెక్షన్ అమలుజరుపుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రత్యేక రిజర్వు పోలీసులను రప్పించారు. వారు పురవీధులలో గస్తీతిరుగుతున్నారు. కొత్తగా అవాంఛనీయ సంఘటనలేవీ సంభవించలేదు. సుందుజాగ్రత్తదృష్ట్యా తాలూకా మేజిస్ట్రేట్ స్థానిక హైస్కూళ్లను, కళాశాలను మూడు రోజులపాటు మూసివేయవలసిందని సూచిస్తూ ఉత్తర్వు చేశారు.

మెలారం రాగిగనులు

హైదరాబాద్, మార్చి 21: ఖమ్మం జిల్లాలోని మెలారంలో తీసిన రాగి ఖనిజం 3.5 శాతం రాగిని యిచ్చినది. యిది అగ్నిగుండాల రాగిగనులకన్నా 2 శాతం ఎక్కువ.

అయితే యీ లోహపుఖనులు మెలారంలో ఎంతదూరం వున్నాయన్నది తెలుసుకోవాలి. ఇది యింకా కేంద్ర సర్వేసంఘం వారు పరిశీలిస్తున్నారు.

ఇది యిలా వుండగా అగ్నిగుండాలగ్రామ త్రవ్వకాలను కొనసాగిస్తున్నారు. కాని అమెరికన్ నిపుణులు యీ గనులను తాము తీసుకోదల్చలేదని భారతీయ భూగర్భశాస్త్ర సర్వేసంఘం వారి త్రవ్వకం అక్కడి ఓపుల సాంద్రతను తెలిపేదిగా లేదని కేంద్రమంత్రి వ్రాశారట.

అయినా యింటీరిమ్ సర్వే అగ్నిగుండాలనుంచి రాష్ట్రంలోని క్షేత్రదాకా రాగిలోహ అవకాశాలున్నాయని వెల్లడించినందువల్ల యిక్కడి త్రవ్వకం సాగుతున్నది. లోతుకు పోయినకొలది, రాగి, సీసపు నిధులు దొరకగలవని నిపుణులు భావిస్తున్నారు.

రాజ్యసభ సభ్యుడుగా శ్రీ ఆనందం ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, మార్చి 21: ఆంధ్రప్రదేశ్ శాసనసమావేశ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఆనందం నిన్న రాజ్యసభ సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేశారు.

రాజ్యసభ అధ్యక్షులు శ్రీ డా. ఎస్. రాధాకృష్ణన్ నిర్వహించిన భారీకి శ్రీ ఆనందం రాష్ట్రశాసన సభనుంచి ఎన్నికయ్యారు.

—:o:—

సంధూరి ప్రసాదరావు సూచన

విజయవాడ, మార్చి 21: శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం భవ ఎంతమాత్రం కొనసాగినా రాష్ట్రానికి తీరని హాని సంభవిస్తుందని, అందువల్ల మంత్రివర్గం రాజీనామా యివ్వాలని శాసనసభలో మార్క్సిస్ట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు (శ్రీ సంధూరి ప్రసాదరావు శాసనసభలో ఆ పార్టీ నాయకుడు (శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి నిన్న ఒక సంయుక్త ప్రకటనలో సూచించారు.

వనరుల వృద్ధికై రాష్ట్రాలకు హెచ్చు అధికారాలు అసాధ్యం

మొరార్జీ స్పష్టీకరణ: రాజ్యాంగాన్ని సవరించాలన్న సూచన తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 21:

ఆర్థిక వనరులను ఇంకా అధికంగా సమకూర్చుకునే అధికారాలను రాష్ట్రాలు తిలిగివుండడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలన్న ప్రతిపాదనను ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ తిరస్కరించారు.

రాష్ట్రాలు పేరాశతో పెద్దలోటు బడ్జెట్ లను తయారు చేస్తున్నవని, ఈ పద్ధతిని ఆర్థిక సంఘం సూచించలేదని, అందుచేత రాష్ట్రాలు లోటుదారి బడ్జెట్‌లపై ఆధార పడరాదని ఆయన హెచ్చరించారు.

కేంద్ర బడ్జెట్‌పై రాజ్యసభలో నాలుగు రోజులపాటు జరిగిన చర్చకు శ్రీ మొరార్జీ నిన్న సమాధానమిస్తూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలను ఆర్థికంగా ఆదుకొనడంలేదని చెప్పడం నిజంకాదని కేంద్రం, రాష్ట్రాలు రెండూ బలంగా వుండవలసిన అవసరం మున్నదున రాజ్యాంగాన్నిసవరించడానికి యిష్టించి, కేంద్రం బలహీనపడేదుకు అవకాశమిస్తే దేశానికి వినాశం తప్పదని ఆయన హెచ్చరించారు.

సమస్యాలలో అటు ఆర్థిక రంగాన్ని, ఇటు రక్షణ రంగాన్ని అభివృద్ధి చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై కలదని, ఇందుకోసం వనరులను సమీకరించడానికి, నాటిని సమంగా పంపిణీ చేయడానికి శక్తినంచిన లేకుండా కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు.

శ్రీ మొరార్జీ తన ప్రసంగంలో ఇంకా ఇలా వివరించారు:

"కేంద్రానికి చెందిన కొన్ని వనరులను రాష్ట్రాలకు బదిలీ చేసేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించడం జరిగితే ఈ వ్యవహారం వనరులు మొత్తంగా పెరగడానికి తోడ్పడదు. అసలు నిజమైన సమస్యవేరు. రాష్ట్రాలు తమకు అందుబాటులో వున్న వనరులను పూర్తిగా వినియోగించుకునేందుకు ఉత్సుకత చూపడంలేదు. రాష్ట్రాలు కేంద్రం పట్ల కంటే వోటర్ల విషయంలోనే బాధపడుతున్నవి. కాని కేంద్రం మాత్రం సాధ్యమైనంత హెచ్చుగా వనరులు సమీకరించాలని ప్రయత్నిస్తున్నది. ప్రణాళికాభివృద్ధికోసం ఈ వనరులను తిలిగి రాష్ట్రాలకు పంపిణీ చేయబడతాయి. అన్ని రంగాలు సమంగా అభివృద్ధి చెందేటట్లు, మధ్యగా ప్రాంతీయ అసమానతలు తొలగిపోయేటట్లు చూడటం కేంద్ర ప్రభుత్వ విధి. ఇలా కాక రాజ్యాంగాన్ని సవరించి ఆర్థిక అధికారాలను రాష్ట్రాలకు యిస్తే అవసరాలను బట్టి కేంద్రమే వనరులను రాష్ట్రాలకు పంచుతుంది.

చక్కెరపై ఎక్సైజ్ సుంకం

చక్కెరపై ఎక్సైజు సుంకాన్ని పునః పరిశీలించడం జరుగదు. ఇప్పుడున్న సుంకంవల్ల స్వేచ్ఛా మార్కెట్‌లోని చక్కెర ధరకు దెబ్బ తగులదు. ఎరువులపై సుంకం విధించడం న్యాయమే. కాని దీనిపై చాలా సుంకం విధించడంవల్ల దీన్ని పునః పరిశీలించడం జరుగుతుంది.

వ్యవసాయ రంగంలోని ఎరువులు, విద్యుత్ సంపు సెట్లు, వ్యవసాయ సంపద— వీటిపై కేంద్ర బడ్జెట్‌లో పన్నులు విధించడం జరిగింది. కొద్ది శాతం మంది వ్యవసాయ సంపద కలిగి వున్నప్పటికి వ్యవసాయ రంగం గిట్టుబాటుగా వుంటున్నది. అందుచేత వీటికి సంబంధించిన పన్నుల వేయడం అసమర్థమైంది. ఇన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం వ్యవసాయ రంగంపై పెట్టిన ఖర్చువల్ల ఫలితం పొందిన ప్రజలనుంచే పన్నులరూపంలో డబ్బు వసూలు చేయడానికి నేను ప్రయత్నిస్తున్నాను.

ధనికులను విడిచిపెట్టి సాధారణ 10 నుంచి 20 వేలవరకు రాబడిపట్టే వర్గాలపై ఎక్కువ పన్నులు వేశామన్న విమర్శ సరిలేనిదనికాదు. ధనికులపై 90 నుంచి 99 శాతం పన్నులు ఇదివరకే వున్నాయి. సంపాదించని రాబడి రు. 10 లక్షలు అంతకుపైబడి వుంటే, దానిపై 105.8 శాతంపన్ను విధించబడి వుంది.

బడ్జెట్‌లో కొన్ని ఆదాయవర్గాలపై పన్ను విధించడం విచారకరమే. కాని దేశం ఆర్థికంగా వుల్లోగమించడానికి అన్నివర్గాలవారిపైనా పన్నులు వేయకతప్పదు.

గత కొన్నిసంవత్సరాలలోను దురాక్రమణల వల్ల, కరువుకాటకాలవల్ల ఆర్థికస్థితిలో పడిన దేశాన్ని మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ రూపొందించడం జరిగింది. పరిశ్రమలకు పన్నుల విషయంలో కొన్ని రాయితీలు ఇచ్చాం. పరిశ్రమలు ముందుకు పోడానికి, ఉద్యోగావకాశాలు పెరగడానికి ఈ రాయితీలు తోడ్పడతాయని ఆశిస్తున్నాను.

రాష్ట్రాలను కూడా దృష్టిలో పెట్టుకుని రు. 250 కోట్ల లోటుతో బడ్జెట్ రూపొందించాను. సాధ్యమైనంత త్వరలో లోటుదారి ద్రవ్యవిధానానికి స్వస్తిచెప్పాలని ప్రయత్నిస్తున్నాను.

రుణ వ్యయంలో కోత జరుగదు

రక్షణరంగంపై పెట్టే ఖర్చును తగ్గించడం సాధ్యపడదు. మనదేశానికి 1962, 1965 సంవత్సరాలకంటే అధికంగా ప్రమాదం కల్గి భావించనక్కరలేదు. ఎటిమ్మన్ పుండుకతప్పదు. ఏ రంగంమాట ఎలావున్నా పుండుకతప్పదు. రక్షణరంగానికి ప్రభుమప్రాధాన్యం యివ్వాలి.

ప్రణాళిక [illegible] పెట్టుబడుల సర్దుబాటు పరికరాలు. సర్దుబాటు ప్రణాళిక సర్దుగా వున్నది. కేంద్రమంత్రివర్గం పరిశీలిస్తున్నది. జాతీయాభివృద్ధిమండలి కూడా పరిశీలించిన తర్వాత పార్లమెంటులో ప్రవేశపెట్టబడుతుంది.

వ్యవసాయరంగంపై ప్రభుత్వం చాలా డబ్బు ఖర్చుపెట్టింది. దీనివల్ల కొంతమంది ధనవంతులైనారు. గ్రామాలలో వున్నవారు కొందరు బంగారాన్ని తులాలెక్కనగాక పౌన్లు లెక్కనే కొంటున్నారని విన్నాను. అలాంటప్పుడు పేదవర్గ కూడా పన్ను పనూలు చేయాలతప్పదు. ఈ కారణంవల్లనే వ్యవసాయ సంపదపైనా, ఎరువులపైనా పన్నువేశాను.

—:o:—

రామేశ్వరీ రాజారావు ఉద్వాసన

కాంగ్రెసు అధిష్ఠానవర్గం కృతనిశ్చయం

న్యూఢిల్లీ, మార్చి 21: బీహారులో మంత్రివర్గంనుంచి రామేశ్వరీ రాజారావు తొలగించడానికే కాంగ్రెసు అధిష్ఠానవర్గం నిశ్చయించుకున్నది.

బీహారులో ప్రజల ప్రభుత్వం పతనమైన, మధ్యావధి ఎన్నికలకు దారితీసినా సరే రామేశ్వరీ రాజారావు తొలగించడానికి కృతనిశ్చయమైంది.

కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఆదేశాలను ఖచ్చితంగా పాటించి అమలుపరచాలని నేడు ఢిల్లీ రాజస్థాన్ టీహారు ముఖ్యమంత్రి శ్రీ హరిహర్ సింగ్‌తో స్పష్టంగా చెప్పినట్లు తెలియవచ్చింది.

రామేశ్వరీరాజా స్వయంగా రాజీనామా యివ్వకపోతే, ముఖ్యమంత్రి రాజీనామాచేసి, తన మంత్రివర్గాన్ని తిలిగి ఏర్పాటు చేయాలని అధిష్ఠానవర్గం భావించింది.

ఇదిలా వుండగా మధ్యావధి ఎన్నికలు రావాలని కోరనటువంటి ఇందిరాకాంగ్రెస్, తదితర పక్షాలు కాంగ్రెసును బలపరచడానికి సుముఖంగా వున్నారని తెలియవచ్చింది.

—:o:—

మతతత్వంవల్ల తలిగే సమస్యలు

పరిశీలనకు జాతీయ సమైక్యతామండలి సంఘం

న్యూఢిల్లీ, మార్చి 21: మతతత్వంవల్ల ఉత్పన్నమయ్యే సమస్యలను పరిశీలించేందుకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షతన 18 మంది సభ్యులతో జాతీయ సమైక్యత మండలి తాలూకు ఉపసంఘం ఒకటి ఏర్పాటు అయింది.

మొదటి సారిగా నేడు ఇక్కడ సమావేశమవుతున్న ఈ ఉపసంఘం, మత సామరస్య పరిస్థితిని, మందలి సిఫార్సులు అమలు అవుతున్నతీరును విమర్శిస్తుంది, సమీక్షించి, తీసుకొనదగు చర్యలను గూర్చి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది.

ఉపసంఘంలో దిగువ సభ్యులు ఉన్నారు. శ్రీయుతులు కె. బి. సహాయ్, జస్టిస్ వీరల, జయప్రకాశ్ నారాయణ, జఫారుల్‌దీన్, దౌలత్‌రామ్, కె. బ్రహ్మానందరెడ్డి, ఎ. ఎస్. ముల్లా, ఎ. కె. మల్హోత్రా, టి. పి. తివారీ, శ్రీమతి సుభద్రా జోషి, శ్రీమతి మైదేలియా దేవి, పాటియాలా మహారాజు, బ్రిగేడియర్ సింగ్ నాట్‌పాయ్, దేవేన్ సేన్, ప్రొఫెసర్ నరేష్ మిశ్ర, [illegible] సభ్యులు.

—:o:—

కన్ననూరులో అగ్నిప్రమాదం

రు. 25 లక్షల మందులు నష్టం

—పదిమందికి గాయాలు

కన్ననూరు, మార్చి 21: నిన్న సాయంత్రం ఇక్కడ బల్సామెడికల్ స్టోర్సులో హఠాత్తుగా అగ్నిప్రమాదం సంభవించి రు. 25 లక్షలకు పైగా విలువచేసే మందులు, తదితర వస్తువులు నాశనమయ్యాయి.

ఈ ప్రమాదంలో గాయపడిన పదినుంచి వ్యక్తులను ఆస్పత్రిలో చేర్చారు. వారిలో ఒకరుపరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లుతెలిసింది.

ప్రమాదంపాలైన భవనంలో పలుతదవలు ప్రేలుళ్లు సంభవించాయి. సలుదిశల వ్యాపించిన మంటలు సమీపంలో పెక్కు కొబ్బరి చెట్లను మాడ్చివేశాయి.

కన్ననూర్, తెల్లచేరి పట్టణాలకు చెందిన అగ్నిమాపకదళాలు నాలుగు గంటలపాటు హోరాహోరీగ మంటలతో పోరాటం జరిపిన అనంతరం రాత్రి 8 గంటలకు అగ్నిపూర్తిగా పల్లారకపోయినా, అదుపులోనికి వచ్చినట్లు తెలిసింది.

స్టోర్సులో నిల్వచేయబడిన మత్తుమందు ఎసిస్టేటికు ఈథర్ వల్లనే ఈ ప్రమాదం సంభవించినట్లు చెప్పబడుతోంది.

భవనం పై అంతస్తులో ప్రాథమికోన్నతపాఠశాల ఒకటిఉన్నది. దానిలోచదువుకుంటున్న సుమారు 800 మంది విద్యార్థులు, ఈ ప్రమాదం సంభవించినప్పుడు అదృష్టవశాత్తు ఆటల మైదానంలో ఆడుకుంటున్నారు.

—:o:—

రిటేరు కానున్న మరో ఇద్దరు సేనానులు

న్యూఢిల్లీ, మార్చి 21—ఇద్దరు సైన్యాధికారులు లెఫ్టినెంట్ జనరల్ పాల్‌బక్స్, లెఫ్టినెంట్ జనరల్ మాలిసింగ్ ఈ ఏడాది రిటైర్ అవుతున్నారు.

లెఫ్టినెంట్ జనరల్ మాలిసింగ్ దక్షిణ ప్రాంతం సేనానిగా ఉంటున్నారు. ఆయన జూలై 7 వ రిటైరు కావలసి ఉన్నారు.

లెఫ్టినెంట్ జనరల్ పాల్‌బక్స్ సెప్టెంబరు 30 వ తేదీన రిటైరు కావలసి ఉన్నారు. ఇప్పుడు వీరు తేజపూర్ సేనానిగా నియమించబడిన జనరల్ నూరెనుషాకు మల్లేనే వీరు ఇరువురుకు కూడా రెండు సంవత్సరాలపాటు పదవీకాలం పొడిగించబడింది.

ఇప్పుడు పూర్వ, దక్షిణ, పశ్చిమప్రాంతాల సేనాధిపుల పదవులను భర్తీ చేయవలసి ఉంది.

విద్యార్థులపై లాఠీచార్జి

కార్యాచరణ సంఘ ప్రతినిధి ప్రకటన

హైదరాబాద్, మార్చి 21: కనీసం అర డజను మంది విద్యార్థులకైనా పోలీసు లాఠీఛార్జీలో గాయాలు తగిలాయని విద్యార్థి సంఘ కార్యాచరణ కమిటీ ప్రతినిధి ఒకరు ప్రకటించారు. శాసనసభ కార్యాలయముందు జరిగిన ప్రదర్శన ప్రశాంతంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు.

బషీర్‌బాగ్ సమీపంలో 9 మంది విద్యార్థులను నిర్బంధంలోకి తీసుకున్నాం అని అందులో కొందరు పోలీసులే కిరణాయిల్ తీసుకొని పోతున్నారని పోలీసు అధికారులు చెబుతున్నారు.

గత 15 రోజులుగా ప్రత్యేక తెలంగాణా కోసం ఉపవాసం చేస్తున్న శ్రీ కొర్రపాటి పట్టాభిరామయ్య బలవంతంగా నిన్నటినుండి వ్రతం విరమించాల్సి వచ్చిందని ఆయన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

తాను అభ్యంతరం తెలిపి నిరసన ప్రకటించినప్పటికీ ప్రభుత్వం తనకు గ్లూకోసు సిలైను ఇన్‌జక్షన్ యిచ్చారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ పట్టాభిరామయ్య యింకా దీపపు వ్రతం నిర్వహిస్తూనే వున్నారు.

ప్రధాన కార్యస్థానం మార్పు: శ్రీ నాగిరెడ్డి ఖండన

హైదరాబాద్, మార్చి 21: మార్చి 16వ తాము అనంతపురంలో పత్రికా ప్రకటన ఏదీ చేయలేదని, మార్చి 14 నుండి అనంతపురం వెళ్లనేలేదని విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ టి. నాగిరెడ్డి యిక్కడ ఇలిడించారు.

శాసనసభ సభ్యత్వం రాజీనామా చేసిన అనంతరం తాను అసలు ప్రధాన కార్యస్థానాన్ని ప్రకాశంజిల్లాకు మార్చుతున్నామని, పత్రికలలో ప్రచురించబడ్డ వార్తపట్ల తమ అభ్యర్థనాన్ని ప్రకటించారు.

తాను మార్చి 14 తరువాత అనంతపురం వెళ్లనేలేదని, అందువల్ల మార్చి 16 వ తాము అక్కడినుండి పత్రికా ప్రకటన చేయటమనే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

ఆంగ్లో నుంచి సేనల ఉపసంహరణ

బ్రిటన్‌కు రోనాల్డ్ వెబ్‌స్టర్ శ్రీముఖం

లండన్, మార్చి 21: ఆంగ్లో దీవి నుంచి బ్రిటిష్ సేనలను ఉప సంహరించేంత వరకూ, రాజ ప్రతినిధి శ్రీ ఆంథోనీ దీవి నుంచి వెళ్లిపోయేంత వరకు ప్రస్తుత సంక్షోభంపై తాను చర్చలు జరపబోనని ఆంగ్లో దీవికి అధ్యక్షుడుగా ప్రకటించుకున్న శ్రీరోనాల్డ్ వెబ్‌స్టర్ బ్రిటన్‌కు సూచనం చేసినట్లు తెలిసింది.

శ్రీ వెబ్‌స్టర్ బ్రిటిష్ విదేశాంగ శాఖకు పంపిన తంతిలో ఈ శ్రీముఖం ఉన్నట్లు తెలిసింది. కాని ఈ వార్త ధ్రువపడలేదు.

శ్రీ వెబ్‌స్టర్ ఆ దీవిలో వున్న బ్రిటిష్ అధికారులను కలుసుకోవలసి వున్నది. బ్రిటిష్ సేనల ఉనికికి నిరసనగా శాంతియుత ప్రదర్శనలుజరుపవలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇదిలా ఉండగా బ్రిటిష్ మంత్రివర్గం నిన్న సమావేశమై ఆంగ్లో పరిస్థితిని, అక్కడకు సేనలను తరలించడంవల్ల కల్గిన అంతర్జాతీయ పరిణామాలను గురించి చర్చించింది.

విమాన ప్రమాదంలో 19 మంది మృతి

న్యూ ఆర్లిన్స్‌వద్ద దుర్ఘటన

న్యూఆర్లిన్స్, మార్చి 21: 24 మందిని తీసుకువెడుతున్న ఒక విమానం నిన్న ఉదయం ఇక్కడ అంతర్జాతీయ విమానాశ్రయంలోకూలి పోయిందని పోలీసులు ప్రకటించారు.

ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు బ్రతికి బయటపడ్డారని కూడా వారు చెప్పారు.

హిందూమహాసముద్ర ప్రాంత దేశాలతో రక్షణ ఒప్పందం

లోక్‌సభలో సభ్యుల సూచన: విదేశాంగమంత్రి దినేష్‌సింగ్ తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 21: హిందూ మహాసముద్ర ప్రాంతంనుంచి బ్రిటిష్ సేనల ఉపసంహరణ దృష్ట్యా ఆ ప్రాంతంలో శాంతిని పరిరక్షించడంకోసం భారతీయ, ఆ ప్రాంతంలోని ఇతర దేశాలకు మధ్య రక్షణ సహకారం వుండాలని లేదా స్థానిక ఒడంబడిక వుండాలని సభ్యులు పలువురు సూచనలను విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ మన్సు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తిరస్కరించారు.

అసంతృప్తకరమైన అనుబంధ ప్రశ్నలకు శ్రీ దినేష్‌సింగ్ జవాబిస్తూ హిందూమహాసముద్ర ప్రాంతాన్ని అణ్వస్త్ర నౌకల బెడద లేకుండాను, అణ్వస్త్రాలలేకుండాను శాంతి ప్రాంతంగా వుంచాలనేది భారత్ వాంఛ అని చెప్పారు. ఈ అభిప్రాయాన్ని రష్యా, ఫ్రాన్సులతో సహా, ప్రస్తుత సమస్యకు సంబంధించిన అన్ని దేశాలకు తెలియజేయడం జరిగిందన్నారు.

హిందూమహాసముద్రంలోను, అరేబియా సముద్రంలోను అణుశక్తికి భారత ప్రాంతీయ జలాలలోను ప్రయాణించే అణ్వస్త్ర జలాంతర్గాములు ఉనికి గురించి, దస్త్రా నౌకా దళం ఉనికి గురించి పత్రిక వార్తలు నిజమేనా అని శ్రీ చింగ్‌లారునాయుడు అడిగారు.

దీనికి శ్రీ సింగ్ జవాబిస్తూ హిందూ మహాసముద్రం చక్కా భారత్‌కే చెందినదనిగాని గుర్తించుకోవాలన్నారు. అంతర్జాతీయ సూత్రాలు, సంప్రదాయాల దృష్ట్యా ఈ సముద్రంలో ఇతర దేశాల నౌకలు ఉనికి పరిశీలించాలన్నారు. ప్రాంతీయ జలాలకు సంబంధించినంతవరకు అక్కడ క్షేమాన్ని ప్రభుత్వం సరళ చర్యలను తీసుకొన్నదన్నారు. ఇతర దేశాల జలాంతర్గాములు ఈ జలాల్లో ప్రవేశించినట్లు వార్త ప్రభుత్వానికి తెలియదన్నారు.

బంగాళాఖాతంలోనికి, హిందూమహాసముద్రంలోనికి రెండు అణ్వస్త్ర నౌకా దళాంతర్గాములను పంపించాలని ఫ్రాన్సు నిర్ణయించిన మాట నిజమేనా అని శ్రీ హనుమంతయ్య అడగ్గా, ఆ విషయంపై ప్రభుత్వానికి ఎలాంటి సమాచారం అందలేదని ఉపమంత్రి శ్రీ సురేంద్ర పాల్‌సింగ్ అన్నారు.

శ్రీ పి. గోపాలన్ ప్రశ్నకు శ్రీ దినేష్‌సింగ్ జవాబిస్తూ, హిందూ మహాసముద్రంలో కమ్యూనికేషన్ల స్థావరాన్ని, అంచెను ఏర్పాటు చేయబడవిషయం, బ్రిటన్, అమెరికాలు భారత్‌కు తెలిపాయని, అయితే ఎలాంటి స్థావరం ఏర్పాటుకుభారత్ సుముఖంగా లేదని అన్నారు.

—:o:—

స్నాతకోత్సవానికి గైర్ హాజరు

సెనెట్‌లో ప్రాతినిధ్యం తగ్గింపుకు ప్రిన్సిపాల్స్ నిరసన

త్రివేంద్రం, మార్చి 21: 60 ప్రైవేట్ కళాశాలల్లో మూడు కళాశాలలు మినహా తతిమ్మా 57 కళాశాలల ప్రిన్సిపాల్స్ విశ్వవిద్యాలయం 49వ స్నాతకోత్సవానికి గైరు హాజరయినారు. కేరళ విశ్వవిద్యాలయ చట్టం క్రింద సెనెట్‌లో ప్రాతినిధ్యం తగ్గించడంకు నిరసనగా వీరీ పని చేశారు. ప్రభుత్వ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్స్ మాత్రం హాజరైనారు.

ఈ

పద్మశ్రీ డా. గోపాలకృష్ణయ్య
అరుణా
స్త్రీల ఆరోగ్య సౌభాగ్యానికి
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
కంచర్లపాలెం రోడ్, మదరాసు-27.

హైదరాబాదులో చిత్ర పరిశ్రమం

ఆంధ్రపత్రిక (ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 21: యువ చిత్ర కారులు మన్‌మోహన్‌దత్ బొమ్మలగల సచిత్రం ప్రదర్శనానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ లలితకళల ఉపాధ్యక్షులు సూరకు సత్యనారాయణ సోమవారంనాడు ఇక్కడ భవనంలో ప్రారంభోత్సవం చేశారు. మార్చి 23 దాకా, కొనసాగే ఈ ప్రదర్శనలో 'చిత్రిణి' కల ఫిలింఫేర్ 'లకరి' ముప్పుగు చిత్రాలు వున్నాయి.

మానసిక వ్యాధుల వైద్యశాల

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్‌సర్వీసెస్, భారత్ కే-రాంచీ-6

రాంచీ విశ్వవిద్యాలయము యొక్క పై వైద్యశాలలో 1 జూలై 1969 నుండి ప్రారంభము కాగల డి. పి. ఎం. (డిప్లొమా ఇన్ సైకియాట్రిక్ మెడిసిన్, డి. ఎం. అండ్ ఎస్. పి. (డిప్లొమా ఇన్ మెడికల్ అండ్ సోషల్ సైకియాట్రీ) కోర్సులలో చేరుటకు అర్హతలు వున్న అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. ఒక్కొక్క కోర్సులో 12 సీట్లు లభించును. కాలపరిమితి : 2 సంవత్సరములు. అర్హతలు:— డి. పి. ఎం. ముఖ్యమైన ఉండవలసినవి : ఎం. బి. బి. ఎస్. లేక రాంచీ విశ్వవిద్యాలయము యొక్క అకడమిక్ కౌన్సిల్‌చే అందుకు సమానముగా గుర్తింపబడిన పరీక్షలో ఉత్తీర్ణులు. పూర్తి రిజిస్ట్రేషన్ తర్వాత ఒక జనరల్ హాస్పిటల్ నందు ఒక సంవత్సరం పాటు హౌస్ సర్జన్‌గా చేసి యుండవలెను. ఉండ తగిన అర్హతలు : ఒక పిచ్చి ఆసుపత్రి లేదా సమానమైన సంస్థలో సైకియాట్రిక్ అనుభవము.

డి. ఎం. & ఎస్. పి:—గుర్తింపబడిన విశ్వవిద్యాలయము నుంచి సైకాలజీలో ఎం. ఏ. డిగ్రీ లేదా రాంచీ విశ్వవిద్యాలయము యొక్క అకడమిక్ కౌన్సిల్‌చే అందుకు సమానముగ గుర్తింపబడిన పరీక్షలో ఉత్తీర్ణత.

గమనిక:—రాంచీ విశ్వ విద్యాలయముచే గుర్తింపబడిన విశ్వవిద్యాలయము నుంచి డిగ్రీ లను తీసుకొని యున్న అభ్యర్థులు ప్రవేశమునకు అర్హులు కారు. మిగిలిన అభ్యర్థులకు సంతృప్తికరమైన వారి చదువును అధారముగా చూసుకొని నెలకు రు. 250/—వంటున స్టైపెండు లభించవచ్చును. ప్రస్తుతము ట్యూషన్ ఫీజు ఏమీ చెల్లించనవసరములేదు. పూర్తి వివరములకు ప్రిన్సిపాల్ - ఇన్‌స్టిట్యూట్ యొక్క మెడికల్ సూపరింటెండెంట్‌కు వ్రాయవచ్చును. దీర్ఘకాలికమైన దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది 15-5-69.

davp 68/669.

నిడదవోలు పురపాలక సంఘము

టెండరు నోటీసు

10—4—1969వ తేది సాయంకాలము 4 గం. వరకు నిడదవోలు పురపాలక సంఘ కార్యదర్శిగారిచే గాని వారి అనుమతి పొందిన ఇతర అధికారిచేగాని లూ క్రింది షెడ్యూలులో సూచించిన పనులు చేయుటకు సీలువేయబడిన టెండరు తీసుకొనబడును. టెండరు ఫారములు, స్పెసిఫికేషన్లు, యితర వివరములు ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకొనవచ్చును.

యన్. యస్ రామకృష్ణారావు
కార్యదర్శి, పురపాలక సంఘం, నిడదవోలు.

షెడ్యూలు

పథకపు నెం.	స్టిమేటు వివరము	స్టిమేటు మొత్తము	ప్రథమ ధరావతు	పనిపూర్తిచేయు వలసిన కాలము
		రు.		
	రోడ్డుట్టులో పనులు అమ్ము	2400/—	120/—	30—6—69
	[illegible]లో ఎరుకల రంగనగు దొడ్డి	900/—	45/—	—డిటో—
	మజదూర్లక్వాల ఎన్‌క్రోచ్మెంటు గేటు ఇరువైపుల రెండు నమూలు కట్టుట.	350/—	20/—	—డిటో—
	ఈ మజదూర్ల క్వాల మంచినీటి కుళాయి వేయుట.	280/—	15/—	—డిటో—
	పాలు మజదూర్ల క్వాలనీలో బకెటు చెప్పు మరుగుదొడ్డి కట్టుట.	2000/—	100/—	—డిటో—
4.	4వ వార్డు పోలిరజవారి వీధిలో రెండు వైపుల డ్రైను కట్టుట.	7850/—	400/—	—డిటో—
5.	5వ వార్డులో గోపాలస్వామి గుడివీధిలో ఇరు ప్రక్కల డ్రైను కట్టుట.	5210/—	260/—	—డిటో—
8.	11వ వార్డు ఉజ్జిని వెంకన్నగారి వీధిలో సిమెంటు రోడ్డు కలియుచోటనుండి మార్కెటు రోడ్డుకలియు జంక్షను వరకు రైల్వే గేటురు రోడ్డుకు డ్రైను	3050/—	155/—	—డిటో—
9.	12వ వార్డు వీరభద్ర టాకీసు జంక్షను నుండి రాయపేట వెస్ట్ రోడ్డు కల్వర్టు వరకు డ్రైను.	6500/—	325/—	—డిటో—
10.	14వ వార్డులో పాలజన వీధిలో డ్రైనుకట్టుట	3025/—	155/—	—డిటో—
11.	15వ వార్డులో రామాలయము వీధిలో ఇరు ప్రక్కల డ్రైను.	2725/—	140/—	—డిటో—
12.	14వ వార్డులో అకుల వారి వీధిలో ఇరుప్రక్కల డ్రైను కట్టుట.	3610/—	185/—	—డిటో—
13.	3వ వార్డులో నెమ్మాల్ వారి వీధికి బ్లాకు టాపు వేయుట.	9125/—	460/—	—డిటో—
4.	12వ వార్డు తుమ్మలపల్లి వారివీధికి బ్లాకు టాపు మరియు డ్రైనుకట్టుట	4925/—	250/—	—డిటో—
5.	13వ వార్డు రామాలయం సిమ్మెంటు రోడ్డుకు మార్కెటు క్వారి రబ్బిష్ మరియు డ్రైనుకట్టుట	4075/—	205/—	—డిటో—
6.	9వ వార్డులో శ్రీ వి. సూర్యారావు ఇంటి వద్ద నుండి శ్రీరామమూర్తిగారి లుంటి వరకు సిమ్మెంటు రోడ్డు మరియు ఇరు ప్రక్కల డ్రైను.	7210/—	360/—	—డిటో—

యన్. యస్. రామకృష్ణారావు,
కార్యదర్శి, పురపాలక సంఘము, నిడదవోలు.

వైద్యులు సంఘం అవినీతి చర్యలు

రాజ్యసభలో రాజ్ నారాయణ్ తీవ్ర ఆరోపణలు: మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 21: కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖలోని వైద్యుల మంజూరు సంఘం అవినీతికి నిలయమై, ధనార్జన సంస్థగా రూపొందిందని రాజ్యసభలో సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ రాజనారాయణ నేడు ఆరోపించారు.

వైద్యుల మంజూరు సంఘంపై తాము చేసిన ఆరోపణలను రుజువు చేయుటానికి అవసరమైన పత్రాలు తమవద్ద కలవని శ్రీ రాజనారాయణ చెప్పుటంతో సభలో గగ్గోలు పుట్టింది.

కేంద్ర పారిశ్రామిక అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌అలీకి దగ్గరగా వున్నవారు లూ వైద్యుల సంఘంద్వారా తమకు కావలసిన పనులు చెరవేటుకొంటున్నట్లుగూడా శ్రీ రాజనారాయణ ఆరోపించారు.

తమ ఆరోపణలను రుజువు చేయుటానికై స్కూటర్ పథకం నమర్పించిన ఉత్తరప్రదేశ్ వ్యక్తి డా. పి. ఎన్. సింగ్‌కు, కేంద్రమంత్రిత్వశాఖలోని ఒక అండర్ సెక్రెటరీకి స్టేట్ గ్రాంట్‌గా వున్న వ్యక్తికి, కేంద్ర పారిశ్రామిక మంత్రి శ్రీ భాస్వప్రకాశ్‌సింగ్ పర్సనల్ అసిస్టెంటుకు జరిగినదంతా చూచి రిజర్వుడ్‌పైన తాము వైద్యుల మంజూరు సంఘం ఆధ్యక్షునికి వివరించినట్లు శ్రీ రాజనారాయణ అన్నారు.

కేంద్రమంత్రి పదవికి శ్రీ ఫక్రుద్దీన్ రాజీనామా చేయాలని శ్రీ రాజనారాయణ కోరుటా, తమ ఆరోపణలను విచారించటానికి పార్లమెంటరీ సంఘాన్ని నియమించాలని అన్నారు.

శ్రీ రాజనారాయణ ఆరోపణలు అసంగతమని కేంద్రమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అభివర్ణించారు. స్టెనోగ్రాఫరు, పర్సనల్ అసిస్టెంటు, డా. సింగ్‌తో ఎందుకు సమావేశమైనారో వివరణ జరుపబడి వున్నదని మంత్రి చెబుతూ, వారిద్దరిని సస్పెండు చేసినట్లు ప్రకటించారు.

తమ స్కూటర్ పథకాన్ని అనుకూలంగా పరిశీలించటానికై ఢిల్లీలోని అస్సాం భవనంలో అస్సాం హోంమంత్రి మొహిదుల్ హకు చౌధురికి 11 వేల రూపాయలు డా. సింగ్ లంచమిచ్చినట్లు గూడా శ్రీ రాజనారాయణ ఆరోపించారు. ఈ మొత్తాన్ని కేంద్ర మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఖర్చులకై వినియోగించినట్లు గూడా శ్రీ రాజనారాయణ అన్నారు.

స్కూటర్ పథకానికి సంబంధించిన కొన్ని పత్రాలకై 600 రూపాయలు అంచం ఇచ్చినట్లుగూడా శ్రీ రాజనారాయణ ఆరోపించారు.

ఈ లంచమిచ్చుకోవడాలలో లోకసభ సభ్యుడు శ్రీ హజారికా, కేంద్రమంత్రిత్వశాఖలోని ఒక పదవుక్తి, కార్యదర్శి మధ్య వర్తులుగా వ్యవహరించారనిగూడా శ్రీ రాజనారాయణ ఆరోపిస్తూ, తమ ఆరోపణలను రుజువు చేయటానికి వారిపద్య సడవిన ఉత్తరప్రత్యుత్తరాలను పేర్కొన్నారు.

స్కూటర్ పథకం మంజూరు చేయటానికై దరఖాస్తులు పెట్టినవారిలో డా. సింగ్ గూడా ఒకరని శ్రీ అహ్మద్ పేర్కొంటూ, డా. సింగ్‌కే వైద్యుల మంజూరు చేయాలని శ్రీ రాజనారాయణ తమకు పలుమార్లు సిఫార్సు చేశారని అన్నారు.

డా. సింగ్‌కే లూ వైద్యుల లున్నారని అనేకమంది పార్లమెంటు సభ్యులు ప్రధానికి విజ్ఞప్తి చేసినమాట వాస్తవమేనని శ్రీ అహ్మద్ అన్నారు. అయితే తాము ఎవరి ఒత్తిడులకు లొంగదలచలేదనీ, నిష్పక్షపాతంగా వ్యవహరించగలమనీ ఆయన స్పష్టం చేశారు.

600 రూపాయల లంచం తీసుకున్న వారిపై చర్యలు తీసుకొనగలమని ఆయన చెబుతూ శ్రీ మొయిసుల్‌హక్ విన్నదీ లూ విషయంలో పద్యవర్తిగా వ్యవహరించలేదని శ్రీ ఫక్రుద్దీన్ అన్నారు.

డా. సింగ్ దరఖాస్తును వైద్యుల సంఘం ఫిబ్రవరి 3వ తేదీన తిరస్కరించగా మధ్యకు ఒక స్కూటర్‌ను పోలెండునుండి తీసుకురావటానికై డా. సింగ్ ఆ విదేశ యాత్రకు అన్ని సంతిని ఫిబ్రవరి 22 నలుచ్చారనీ, ఇలా విడుదుకు చేయవలసి వచ్చిందనీ శ్రీ రాజనారాయణ ప్రశ్నించారు.

శ్రీ రాజనారాయణ చేసిన ఆరోపణలలో ప్రాథమికమైన సత్యం వున్నదని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ లోకనాథ్‌మిశ్రా అన్నారు.

ప్రధాని వీహార్ పర్యటనకైన ఖర్చు

రాజ్యసభలో దేశీయాంగశాఖ సహాయమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 21: ప్రధానమంత్రి వీహార్‌లో ఎన్నికల ప్రచారం జరిపిన సందర్భంలో అయిన ఖర్చులు డీలక్ గవర్నర్ కాంగ్రెస్ పార్టీ మీద రుద్దినవి, దీనిని తమకు తెలియదని దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ వి. సి. శుక్లా మొన్న రాజ్యసభలో డాక్టర్ భాయిమహావీర్ ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి పర్యటన సందర్భంగా 17 లక్షల రూపాయల ఖర్చు అయినమాట నిజమేనా అని శ్రీ భూపేష్‌గుప్తా అడిగారు.

పంజాబ్ ప్రభుత్వం నివేదిక ప్రకారం శ్రీమతి గాంధి గత జనవరిలో అమృత్‌సర్ వెళ్ళినప్పుడు 108 పోలీసులను అధికారులను భద్రత కోసం నియమించడం జరిగిందని వారి కోసం 2150 రూపాయల ఖర్చయినదని అన్నారు.

శ్రీమతి గాంధి కలకత్తా వెళ్లినప్పుడు 20 నిముషాలసేపు ప్రసంగించినప్పుడు 8000 మంది పోలీసులను అక్కడ నియమించారా లేదా అని శ్రీ గుప్తా అడిగారు. ఈ 20 నిముషాల ప్రసంగంకోసం ఏర్పాట్లకు రెండు లక్షల రూపాయలు ఖర్చయినదని, అంటే ప్రతి నిముషానికి పది వేల రూపాయల ఖర్చు జరిగిందని ఆయన తెలిపారు.

కేంద్ర ప్రభుత్వంలో ముగ్గురు యోధులకు ప్రతి ఒక్కరికి రక్షణకు ఎంతమంది పోలీసులు అవసరమని ఆయన ప్రశ్నించారు.

ప్రముఖులకు ఏ విధమైన రక్షణనీర్పాట్లు చేయాలి అనే విషయాన్ని రాష్ట్రప్రభుత్వాలే పరిస్థితిబట్టి నిర్ణయించవలసివున్నదని శ్రీశుక్లా జవాబిచ్చారు.

పౌర రక్షణ పథకాలలో కోతకు సమయం కాదు

రాష్ట్రాలకు శ్రీ చవాన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, [illegible] పరిస్థితి మనం అలుసుత్వంతో ఉండవలసిన విధంగా లేదని, అందువేత పౌరరక్షణ పథకాలలో కోత విధించబడదని దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న రాష్ట్రాలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రాల సూచన మీదే, అత్యవసరాల అంచనాల ప్రాతిపదిక రెండు సంవత్సరాల క్రితం రూపొందించి, కేంద్రంచే ఆమోదించబడిన పథకాలను ఇంత వరకు అమలు చేయని రాష్ట్రాలకు తానీ విజ్ఞప్తి చేస్తున్నట్లు శ్రీ చవాన్ హోమ్ గార్డులు, పౌరరక్షణ కార్యకర్తల సమావేశంలో చెప్పారు.

ఇది అంత సంతోషదాయకమైన విషయం కాదని చెప్పడానికి తాను విచారిస్తున్నానని ఆయన అన్నారు.

హోంగార్డులు, పౌరరక్షణ సంస్థలలో నిరంతరాయమైన పురోగతి జరిగేటట్లు చూడడానికి వీలుగా ప్రభుత్వం హోంగార్డుల, పౌరరక్షణ సలహా సంఘాన్ని ఏర్పాటు చేయబోతున్నదని ఆయన తెలిపారు.

హోంగార్డుల కృషిని ఆయన ప్రశంసించారు.

ఈ రెండు సంస్థల స్వరూప స్వభావాలు స్వయంప్రతిపత్తిగా నిలిగే కొనసాగాలని, ప్రజలు మరింతాధికంగా వాటి కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన అన్నారు.

దేశీయాంగ శాఖ కార్యదర్శి శ్రీ హెచ్. లాల్ హాజరైనారు. అత్యవసర పరిస్థితిని తొలగించడమంటే మనకు ప్రమాదం తగ్గిందని అర్థం కాదన్నారు.

మిత్రదేశాల నౌకలచే భారత రేవుల వినియోగం

స్వరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 21: మిత్ర దేశాలకు చెందిన నౌకలు భారతీయ రేవులకు మామూలుగా వచ్చి వెళ్లడాన్ని అనుమతించే విధానాన్ని కొనసాగించాలని, ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని, అంతర్జాతీయ ఆచారానికి, భారత్ ప్రకటిత విధానాలకు లోబడి అనుగుణమని రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

రష్యా నౌకా దళానికి చెందిన నౌకలు భారతీయ రేవులను వినియోగించుకోనడానికి సోవియట్ రక్షణ మంత్రికి హామీ రిచ్చినట్లు వచ్చిన వార్తలపై శ్రీ జె. పి. యాదవ్ తదితరులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి బదులు చెబుతూ, హిందూ మహాసముద్రాన్ని ఉద్రిక్త ప్రాంతంగా ఏ దేశం చేసినా దానికి భారత్ విముఖమేనని, ఏదేశానికి స్థావరాలు సమకూర్చడానికి కూడా వ్యతిరేకమని ఆయన అన్నారు.

భారత్‌కు ఏ దేశంతోను రక్షణ ఒప్పందం లేదనీ, భారత్ సోవియట్ ప్రతినిధి వర్గాల మధ్య జరిగిన చర్చలు చైనాకు సంబంధించి ఉభయులకు గల సమస్యలపై జరిగినాయని ఆయన చెప్పారు.

ఆంగిల్లా దీవిలో బ్రిటిష్ సేనలు

ప్రతిఘటన లేకుండానే సైనికచర్య పూర్తి

దివాలీ, లండన్, మార్చి 21: బ్రిటిష్ నౌకాదళపు సైనికులు రబ్బరు బోట్లలోను, హెలికాప్టర్లలోను నిన్న లండన్‌కు దీవిలో ప్రవేశించారు. దీవిలో శాంతి భద్రతలను నవరుద్ధరించడానికి తాము వచ్చినట్లు అంతు పుండు వారు విమానాల ద్వారా దీవివాసులకు తెలియజేశారు.

దుంటిపలే తిరుగుబాటు జరిగిన 24 కిలోమీటర్ల విస్తీర్ణం గల లండన్ దీవి తీరంలో మిసర్వ్, రోసన్ అనేకెండు యుద్ధ నౌకలనుంచి బ్రిటిష్ సైనికులు దీవిలోకి ప్రవేశించారు. ఇది నిన్న తెల్లవారు జామున జరిగింది.

తమకు ఎలాంటి ప్రతిఘటన ఎదురుకలేదని వారు నౌకలలోనివారికి సమాచారం పంపారు.

దీవిలోని విమానాశ్రయాన్ని బ్రిటిష్ సైనికులు ఆక్రమించుకొన్న అనంతరం సీనియర్ బ్రిటిష్ ఉద్యోగి శ్రీ టి. నీలి దీవిలో వెళ్ళి బ్రిటిషురాణి కమిషనర్‌గా బాధ్యతలను స్వీకరించారు.

దేశంలో 219 ఆకలిచావులు. 36 వేల మంది ఆత్మహత్య

1966 లో పరిస్థితిపై దేశీయాంగ శాఖ సేకరించిన సమాచారం వివరాలు

న్యూఢిల్లీ, మార్చి 21: 1966 లో దేశం మొత్తం మీద 219 ఆకలి చావులు సంభవించినట్లు దేశీయాంగశాఖ నివేదిక తెల్పుతోంది.

ఇంకా పరిణామాలు తమిళనాడులో అత్యధికంగా నమోదయినవి. అక్కడ 65 మంది మరణించారు. బిహార్‌కు తరువాత రెండోస్థానంలో ఉత్తరప్రదేశ్‌లో 31 మంది మరణించారు.

కేరళలో 51 మంది, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్‌లలో 20 మంది చొప్పున తిండిలేక మరణించారు. పంజాబ్, జమ్మూ కాశ్మీర్, ఒరిస్సా, నాగాలాండ్‌లలో కన్నా తక్కువ మంది మరణించారు.

కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించి సంతవరకు ఒక్క పుదుచ్చేరిలో మాత్రం ఇద్దరు వ్యక్తులు తిండిలేక మరణించారు.

1966లో దేశం మొత్తంమీద 36,104 మంది జనం ఆత్మహత్య చేసుకున్నారని దేశీయాంగ శాఖకు అందిన సమాచారం తెల్పుతోంది.

ఆత్మహత్యకు పాల్పడే పురుష స్త్రీలలో కంటే పురుషులలో ఎక్కువగా కనిపిస్తోంది. ప్రతి 59 మంది పురుషులకు 41 మంది స్త్రీలు వంతున ఆత్మహత్య చేసుకున్నారు.

ఆత్మహత్య చేసుకున్నవారిలో 159 మంది రాజకీయ కారణాల మూలంగా చేసుకున్నారు. 38 మంది మత సంబంధమైన కారణాలను పురస్కరించుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

రాజకీయాల సమేయం గల ఆత్మహత్యలు ఉత్తరప్రదేశ్, బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అధికంగా సంభవించాయి.

—o:o—

చైనా-రష్యాల సరిహద్దు సంఘర్షణ

ఢిల్లీకి మాస్కో వివరణ

న్యూఢిల్లీ, మార్చి 21: చైనా, రష్యా సైన్యాలమధ్య తూర్పు సరిహద్దులలో జరుగుతున్న సంఘర్షణలను గురించి సోవియట్ ప్రభుత్వం భారతప్రభుత్వానికి తెలుపులూనే ఉన్నదని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈ సంఘర్షణ విషయంలో భారతప్రభుత్వం బహిరంగంగా తన సానుభూతిని ప్రకటించలేదు. రెండు అగ్ర రాజ్యాల మధ్య సంఘర్షణ జరుగుతున్నప్పుడు ఎటువైపుకూడా మాట్లాడరాదన్నది భారతప్రభుత్వం ఆచారంగా పెట్టుకున్నది. ఇంతవరకూ ఆ ఆచారాన్ని బిగువుతనంగానే పాటిస్తూ వచ్చింది.

గవర్నర్లను నియమించే హక్కు రాష్ట్రాలకు ఉండాలని సుందరయ్య వాదం

కలకత్తా, మార్చి 21: గవర్నర్లను నిర్ణయించుకునే హక్కు రాష్ట్రాలకు ఉండాలనీ, అలాగే రాష్ట్రాలకు సంపూర్ణమైన స్వయంనిర్ణయాధికారం ఇచ్చేనిమిత్తం భారత రాజ్యాంగంలో "సమాఖ్య కమైన హక్కు జరగాలి" అని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య కోరారు.

తమకు ఇష్టమైన గవర్నరును నిర్ణయించుకుని, అవసరమనిపించినప్పుడు ఆయనను వెనక్కు పిలిపించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలనీ, అలాగే కేంద్ర ప్రభుత్వానికి అది ఇష్టం లేదనికూడా శ్రీ సుందరయ్య ఇక్కడ పత్రికావిలేకరుల గోష్ఠిలో చెప్పారు.

ఎన్నికైన రాష్ట్రప్రభుత్వాలు తాను చెప్పినట్లు నడుచుకోవాలని కేంద్రం భావిస్తున్నదనీ, తన "ఉత్తర్వులను" పాటించకపోతే మంత్రివర్గాన్ని పడగొడతామని బెదిరిస్తున్నదనీ కూడా శ్రీ సుందరయ్య తెల్పారు.

ఉమ్మడి జాబితాలో వున్న విషయాలను రాష్ట్రాలకు బదిలీచేసేందుకు అనువుగా రాజ్యాంగాన్ని సవరించాలనీ, పన్నులరూపంలో కేంద్రానికి వచ్చే ఆదాయంలో 70 శాతం రాష్ట్రాలకు ఇవ్వాలనీ శ్రీ సుందరయ్య సూచించారు.

"పశ్చిమబెంగాల్ మంత్రివర్గం తయారు చేసిన తమ ప్రసంగంలోని కొన్ని భాగాలను చదవడానికి నిరాకరించి గవర్నర్ శ్రీ ధర్మవీర రాజ్యాంగరీత్యా తనకు సంక్రమించిన విధులను బుద్ధిపూర్వకంగా విడనాడారు" అని కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పోలిట్‌బ్యూరో ఒక ప్రకటనలో విమర్శించింది.

ఇంపీరియల్ టుబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ధరల సవరణ ప్రకటన

తేది 6—3—69 గల ఆంధ్రపత్రిక దిన పేపరులో ప్రకటించిన పై ప్రకటనకు బదులుగా లూ క్రింది సవరణలు గుర్తింపవలసి గోరబడ్డాయి.

ఎ) కొత్తగా చేర్చబడినది :
ఇండియా ఫిల్టర్ టిప్‌డ్ 10 సిగ. రు. 1—50

బి) పేరుమార్పు సవరణ :
ప్రకటించబడిన పేరు : ఇండియా కింగ్స్.
సవరణ పేరు : ఇండియా కింగ్స్ ఫిల్టర్ టిప్‌డ్

సి) రేట్లలో మార్పులు :

		ప్రకటించిన రేటు	సరిచేసిన రేటు
లక్కీ షా	10 సిగ.	రు. 0—30	రు. 0—35
రెడ్‌క్రాస్	10 సిగ.	రు. 0—30	రు. 0—28

ఇవన్ని కొత్త వి!!! ఇవన్ని రీసావి!!

రీసా రుంబ
దిట్టంగా నిర్మింపబడిన 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్
రు. 165/- స్థానిక పన్నులు మాత్రం అదనం





ఇతర ఎ.సి. ట్రాన్సిస్టర్ మాడల్స్ కూడా లభించును

రీసా రాప్‌సోడి
6 వాల్వులు 3 బ్యాండ్లు
ఆల్ వేవ్ మాడల్
రు. 300/-
స్థానిక పన్నులు & ఎక్సైజ్ డ్యూటీ అదనం

ఇప్పుడు రీసా, జపానులో శిక్షణ పొందిన ఇంజనీరు యొక్క కొత్త సాంకేతిక విధానములను ఉపయోగిస్తున్నది.

వివరములకు & మీ సమీపమందలి రీసా డీలర్ అడ్రసుకు, మాకు వ్రాయండి : రీసా కంపెనీ, 11, మౌంట్ రోడ్, మద్రాసు-2

ఈ భాగమును చింపి మాకు పంపండి
నేడో రుంబ / రాప్‌సోడి వివరములు జరూరుగా పంపండి.
మీ పేరు
మీ అడ్రసు
ప్రతినిధులు లేని చోట డీలర్‌షిప్ వివరములకు వ్రాయండి

Chari

ధీమాగా చెప్పండి
బ్రహ్మాండంగా అమ్మబడుతూన్న భారత దేశపు పంకా ఏది?

ఉషా
అని వేరే చెప్పాలా
ఉషా

ఉషా పంకాల్లో ఎంచుకొనేందుకు రకరకాలున్నాయి.
ఉషా పంకాలకు కరెంటు చాలా తక్కువ ఖర్చవుతుంది.
ఉషా పంకాల అమ్మకానికి సెంటర్లు 3000కు పైనే వున్నాయి.
ఉషా పంకాల తీరు, స్టైలుదర్జాగా వుంటుంది.
ఉషా పంకాలు ఇబ్బంది పెట్టక అద్భుతంగా పనిచేస్తాయి.
ఉన్నమాటే, ఎవరు చూచినా ఉషా పంకాల్నే కొంటున్నారు.

ఉషాకు దేశమంతటా మారుమూలల్లోకూడా డీలర్లున్నారు.

ఉషానే కొనుక్కోండి—దాన్ని మించిన పంకాలేదు.

గంటల పంచాంగం

శ్రీ సౌమ్యనామ సం చైత్ర శు. చవితి
1969 సం. మార్చి 22 శనివారం
సౌ: చవితి: వ.10.59, భరణి: వ.12.17, వర్జ్యం: రా. 1.23 మొదలు 3.8 వరకు.
1969 సం. మార్చి 23 ఆదివారం
ఆది: పంచమి: వ. 12.37, కృత్తిక వ. 2.29. వర్జ్యం: లేదు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తన ఘనంబువకగు దా
నొరులకు నవి పేయకునికి
నిరాయణము పరమధర్మ పథముల కెల్లన్
(మహాభారతము

శ్రీ సౌమ్యనామ సం. చైత్ర శు. చవితి
శనివారం

అసలు స్వరూపం

—:o:—

తెలంగాణాలో సాగుతున్న హక్కుల ఉద్యమం అసలు స్వరూపం బయట పడుతున్నది. తెలంగాణా రక్షణలు హక్కుల కోసం తాత్రియం వ్యక్తం చేస్తున్న వారిలో అందరి నిజగతి చెప్పలేము గాని కొందరు ముందు హక్కులు, రక్షణలు, మిగులు నిధులు అని ఆంధ్రప్రదేశ్ ఫెడరల్ వ్యవస్థనీ, అందులో తెలంగాణా ప్రాంతానికి ప్రాంతీయ స్వాతంత్ర్యం అని ఒక వాదాన్ని లేవదీసి, దాన్ని పట్టుకుని, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలగ్ర నాయకులతోను, కేంద్రప్రభుత్వ నాయకులతోను మాట్లాడడానికి రాష్ట్రంలో పరిస్థితి విపరీతం దానికి బయలుదేరి వెళ్ళారు. ఆ వెళ్ళేవారిలో ఒకరు ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలిలో మంత్రి ఆయన [illegible] కోండా లక్ష్మణ్ బాపూజీగారు రెండవ ఆయన తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ చొక్కారావు గారు.

ఇప్పుడు శ్రీ చొక్కారావుగారు ప్రాంతీయ సంఘం అధ్యక్షుడి హోదాలో వెళ్ళారో లేక వ్యక్తిగత బాధ్యతమీద వెళ్ళారో అక్కరలేదు కాని, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీగారు, మంత్రి అవడం చేత ఆయన ఎట్లా వెళ్ళినా కొన్ని ప్రశ్నలు ఉత్పన్నం కాకతప్పదు. ఆయన సొంత బాధ్యత మీద వెళ్ళారు అంటే ఆయన మంత్రిగనుక మంత్రివర్గ సమిష్టి బాధ్యత కట్టేంది గనుక, ఆ వెళ్ళడం తప్పు కాదు ఆయన మంత్రిగానే వెళ్ళారు అంటే, రాష్ట్ర మంత్రిమండలి, ఈ ప్రాంతీయ స్వాతంత్ర్య వాదాన్ని ఆమోదించి ఆయనను పంపించిందా అన్న ప్రశ్న ఉదయిస్తుంది. శ్రీ కొండా లక్ష్మణ్ గారు తాము ముఖ్యమంత్రితో మాట్లాడాము అంటున్నారు. ఆయన ఎవరితో మాట్లాడారు అన్నది ప్రశ్న కాదు ఆయన ఈ వెళ్ళడమే ప్రశ్న. ఆయన ఈ వెళ్ళడం, మంత్రిమండలిని ముఖ్యమంత్రిని కూడా రాష్ట్రంలో నవ్వులపాలు చేస్తున్నది. తెలంగాణా హక్కులపేర ఉద్యమం అంటూ ప్రారంభం అయిన దగ్గర నుంచీ రాష్ట్ర మంత్రిమండలి ప్రజలలో పరిహాసభాజనం అయిపోతూ వస్తున్నది. దానికి ఇప్పుడు ఇది పతాకస్థాయిగా ఏర్పడుతున్నది. ఎందుచేతనంటే ముఖ్యమంత్రి రాష్ట్రప్రభుత్వము కూడా తెలంగాణా రక్షణలకు, హక్కులకు చేయవలసిందంతా చేస్తున్నది. ఈ సందర్భంలో వారు, తక్కిన ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను కూడా గమనింపులోకి తీసుకోవడం లేదు. పైగా ప్రభుత్వం చేసిన లోపాలకు, ఆ ప్రాంతాల ప్రజలు బాధ్యులు అయినట్లు వారిపై విపరీత కాండ నడుపబడగా, ఇదంతా విపరీతమైన ప్రచారం సాగింపబడుతూ ఉండడం చూస్తూ ఊరుకొంటున్నారు. అసలు ఈ మంత్రిమండలిలో ఏకి కంటి వ్యవహారమా లేక, రెండుకుండల వ్యవహారంగా పరిణమించిందా అన్న అనుమానం కొందరికి ఈ స్థితిలో కలుగుతూ ఉన్నదంటే అందుకు ఆశ్చర్యం ఏమీ లేదు.

ఈ సంగతిని అట్లా ఉంచివేసినా ఇప్పుడు తెలంగాణా వ్యవహారం చెందుతున్న పరిణామాన్ని పరిశీలిస్తే దాని కథ అంతా ఊరికే బయటకు వొచ్చేస్తున్నది. ముందు ఒక రక్షణమైన ఉద్యమాన్ని ప్రారంభం చేసి దానివల్ల ఏదో సాధించుకుందామనుకొని, ఆ తరువాత ఇప్పుడు ప్రాంతీయ స్వాతంత్ర్యం అన్న వాదందాకా దాన్ని తీసుకట్టించడం జరుగుతున్నది. ప్రత్యేక తెలంగాణాకు ఇది ఒక మెట్టు తక్కువ. ఇప్పుడు అంతవరకూ ఎక్కువవారు, ఆ మెట్టు ఎక్కరని లేదు. వారు ఏమి చేసినా ఇబ్బంది లేదు, కాని రాష్ట్రంలో తాము తిష్ట ఇంకెవరూ లేరన్న ఒకానొక విధమైన అభిప్రాయానికి నివ్విష్టతతో ఈ పని సాగింపబడుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలుగుతుంది తాము ఏమి చేసినా సాగుతుందని, వీరు ఇట్లా చేస్తున్నారా అనిపిస్తుంది. ఇందుకు ముఖ్యమంత్రి బలహీనత, మంత్రిమండలిలో చీలికలు కారణమా? రక్షణల పేరుతో ఛద్మాకారంగా [illegible] తెలంగాణా ఉద్యమం సాగింపబడుతూ ఉన్నదని ఇప్పటి ఈ ప్రాంతీయ స్వాతంత్ర్య వాదంవల్ల అర్థం కావడం లేదా?

ప్రత్యేక తెలంగాణా వాదాన్ని ఖండిస్తూనే, ప్రత్యేక తెలంగాణకు తుల్యమైన వ్యవస్థ రాష్ట్రంలో ఏర్పడాలి అన్నంతవరకూ, పరిస్థితి తీసుకునిపోబడుతున్నప్పుడు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలవారు మొత్తం పరిస్థితినిగురించి సవ్యమైన ఆలోచన చేసుకోవలసిన అవసరం ఏర్పడలేదా?

—:o:—

నక్సలైటులప్రమాదం

బి. రాజగోపాలరావు హెచ్చరిక

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, మార్చి 21: శ్రీకాకుళం జిల్లాలోని ఏజన్సీ ప్రాంతంలో గత సంవత్సరంగా గిరిజనుల నక్సలైటు కార్య కలాపాలు సాగుతున్నాయి. ఆ ప్రాంతానికి వెళ్ళాలన్న (ఆ.క) పార్టీ నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి సంకల్పం యిక్కడి అధికారులలోను ఆందోళనకరంగా ఉంది.

గుమ్మపూర్‌లో అనేక నక్సలైటు మార్క్సిస్టుల కేంద్రాలు ఉన్నాయని ఒరిస్సా ముఖ్యమంత్రి పేర్కొని ఉన్నారు. పార్వతీపురం ఏజన్సీలో గల కురుపాలకు దగ్గరగా ఉన్నది ఆ ప్రాంతం.

పార్వతీపురం ఏజన్సీ ప్రాంతంలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి.రాజగోపాలరావు పర్యటించారు. రాజకీయ స్థాయిలో ప్రతిగా రాజకీయ కేంద్రాలను ఆ ప్రాంతంలో ఏర్పాటుచేశారు.

అంతర్రాష్ట్ర విప్లవాలకు సంబంధించిన శ్రీ నాగిరెడ్డి ప్రకటనను ప్రస్తావిస్తూ ఆ ప్రకటనను తక్కువగా అంచనా వేయరాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు.

శ్రీకాకుళం స్థానరంగా ఏర్పాటు చేసుకుని భారత దేశమంతటా తిరుగుబాటు జరుపాలన్న తమ సంకల్పాన్ని మార్క్సిస్టులు బాహాటంగా వెల్లడిస్తున్నారు. దానిని ఏమీ దాచబెట్టడంలేదు. పశ్చిమ బెంగాల్‌లో గల మార్క్సిస్టులు కమ్యూనిస్టులు యీ ఉద్యమం వెనుక ఉంటారు. నక్సలైటు అల్లరులను సాయుధ తిరుగుబాటుగా మార్చాలని మార్క్సిస్టులు కమ్యూనిస్టులు భావిస్తున్నారు. పై అంశాన్ని ఏ మాత్రంవిస్మరించరాదు. చాల మెలకువతో గమనించాలి. స్థానిక పోలీసులు ప్రశంసాపాత్రంగా వ్యవహరిస్తున్నారు. అయితే శత్రువులు ఉన్నత స్థాయిలో కార్యక్రమం ప్రారంభిస్తే పుడు పైన్యాలకుగాని, కేంద్ర పోలీసుకు గానికర్తవ్య బాధ్యత వస్తుగి చాలి.

గత 12 ఏళ్లలో తెలంగాణాలో విద్యుత్ అభివృద్ధి

బోర్డు అధికారి వివరణ: కొత్తగూడెం, రామగుండంలలో మరికొన్ని యూనిటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 21: కొత్తగూడెం థర్మల్ కేంద్రంలో మరో రెండు వందల మెగావాట్లయూనిట్ ఒక దానిని, పది మెగావాట్లసెట్టు మరో దానిని యూనిట్లను రామగుండంలో 62.5 మెగావాట్ల యూనిట్‌ను ఒకదానిని వెంకొల్పడం జరుగుతుందని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ బి. పి. శాస్త్రి వెల్లడించారు.

శ్రీ శాస్త్రి నిన్న రాత్రి హైదరాబాద్ ఆకాశవాణి ద్వారా ప్రసంగిస్తూ యిలాచెప్పారు: "గత 12 ఏళ్ళలోను ప్రధాన ట్రాన్స్‌మిషన్ లైన్‌లను సబ్‌స్టేషన్‌లను నెలకొల్పారు. తెలంగాణా ప్రాంతంలో తగు విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి పిళ్ళు కల్పించారు. ఇది వరకే ఉన్న సౌకర్యాలు కారణంగా, యీ ప్రాంతంలో విద్యుదభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయి.

"ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన సమయంలో తెలంగాణా ప్రాంతం బాగా వెనుకబడివుంది. ఇక్కడ విద్యుదభివృద్ధి చాలా తక్కువ. తెలంగాణాలోగల పదివేల పట్టణాలు, గ్రామాలలో 1957 ఆఖరునాటికి 18 పట్టణాలు, గ్రామాలకు మాత్రం విద్యుత్ సౌకర్యం ఉంది. ఒక రాష్ట్రం, లేదా ఒక ప్రాంతం అభివృద్ధికి విద్యుత్ తలసరి వినియోగం ఒక కొలబద్ద. ఆంధ్రప్రదేశ్ అవతరణ సమయంలో తెలంగాణాలో తలసరి విద్యుత్ వినియోగం అయిదు యూనిట్లు అయినా లేదు. విద్యుదభివృద్ధి సౌకర్యాలు ప్రధానంగా హైదరాబాద్, సికిందరాబాదు జంటనగరాలకు మాత్రమే పరిమితమై ఉన్నాయి. ఈ ప్రాంతం అంతటిలోనూ విద్యుత్ వినియోగదారులు నలభైవేలు అన్నా లేరు. 1956లో హుస్సేన్‌సాగర్, నిజాంసాగర్‌లలో విద్యుత్ స్టేషన్‌లు పనిచేయడం ప్రారంభించాయి.

"అక్కడక్కడ డీసెల్‌పవర్ స్టేషన్‌లుపని చేసేవి. ఈ స్టేషన్‌లుఅన్నిటికీ కలిపిసుమారు 40 మెగావాట్ల విద్యుత్‌ను మాత్రం ఉత్పత్తి చేయగలిగే శక్తి ఉంది. రామగుండం థర్మల్ కేంద్రం నిర్మాణంలో ఉంది. విద్యాభివృద్ధికి సంబంధించి యీ ప్రాంతంబాగా వెనుకబడి వున్నందున, తెలంగాణాలో విద్యుత్ విస్తరణకు ప్రత్యేక చర్యలను తీసుకొనడం జరిగింది. సిద్దిపేట నుంచి హైదరాబాద్‌కు 66 కె. వి. లైన్‌లను వేయడం ద్వారా రామగుండం పవర్‌హౌస్‌నుంచి హైదరాబాద్‌కు [illegible] యాలని, తాండూర్‌నుంచి 132 కె. వి. లైన్‌లను నిర్మించి హైదరాబాదుకు నాగార్జునసాగర్‌నుంచి విద్యుత్ సరఫరా చేయాలని, రామగుండం పవర్‌హౌస్‌లో మరో బాయిలర్‌ను ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. ఆశించిన ఆదాయాన్ని యిచ్చే విస్తరణ పథకాలు ఏమీ యీ ప్రాంతంలో లేవని 1957లో కనుగొన్నారు.

రు 20 కోట్ల ఖర్చుతో సమగ్ర పథకం

లాభదాయకమైన పథకాలను రూపొందించడం చాలా కష్టమైంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే సుమారు రు 20 కోట్ల ఖర్చుతో తెలంగాణా హైడ్రోథర్మల్ పథకం అనే ఒక సమగ్ర పథకాన్ని రూపొందించారు. గతంలో మంజూరయిన పథకాలతోపాటు యీ పథకం (1) 33 కె. వి. సబ్‌స్టేషన్‌లు 27, (2) 78 మైళ్ళ 33 కె. వి. లైన్‌లు, (3) 900 మైళ్ళ 11 కె. వి. లైన్‌లు, (4) నాలుగు కేంద్ర డీసెల్ స్టేషన్‌లు, (5) 85 చిన్న డీసెల్ స్టేషన్‌లు ఉన్నాయి. తెలంగాణాలో విద్యుదభివృద్ధికి యీ పథకం బాగా దోహదం చేసింది. తొమ్మిదిజిల్లాలన్నింటిలోనూ ట్రాన్స్‌మిషన్‌లైన్‌లను నిర్మించారు. ఆ తర్వాతి అభివృద్ధి ఎంతో సులభమైంది. ద్వితీయ ప్రణాళిక కాలంలో యీ ప్రాంతంలో విద్యుదభివృద్ధికి రు 10 కోట్ల 45 లక్షలు ఖర్చు చేశారు.

ఈ కాలంలో యీ కిందిపేర్కొన్నపనులు జరిగాయి. (1) రామగుండం విద్యుత్ కేంద్రం నిర్మాణం ముగిసింది, 12.5 మెగావాట్ల శక్తిగల మూడు థర్మల్ యూనిట్లు పనిచేయడం ప్రారంభించాయి. (2) 618 మైళ్ళ 33 కె.వి. లైన్‌లను, 770 మైళ్ల 11 కె. వి. లైన్‌లను వేశారు. (3) నిజాంసాగర్ నిజామాబాద్, నిర్మల్, మహబూబ్ నగర్‌లలో కేంద్రడీసెల్ స్టేషన్‌ల నిర్మాణం పూర్తయి పనిప్రారంభించాయి. (4) 511 గ్రామాలు, పట్టణాలను, 1885 పంపుసెట్లను విద్యుదీకరణ చేశారు. వ్యక్తిగత విద్యుత్ వినియోగం తెలంగాణాలో 12 యూనిట్లకు పెరిగింది.

తెలంగాణాలో విద్యుత్ అభివృద్ధి క్రింద మూడవ ప్రణాళిక కాలంలో రు 24.3 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్‌కు ఖర్చుచేసిన మొత్తంలో యిది 36 శాతం. మూడవ ప్రణాళికా కాలంలో తెలంగాణాలోను జంటనగరాలలోను విద్యుత్ కొరత ఏర్పడింది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు వెల్గూరు నుంచి 2.5 మెగావాట్ సెట్లు రెండింటిని తెచ్చి, హుస్సేన్ సాగర్‌పవర్ హౌస్‌లో నెలకొల్పడం జరిగింది. (1) తాడేపల్లినుంచి ఎర్రగడ్డకు 132 కె. వి. లైన్‌లను విద్యుదీకరణచేసి, హైదరాబాద్‌కు మాచ్‌ఖండ్ నుంచి విద్యుత్తును సరఫరా చేశారు. (2) విద్యుత్ కొరత నివారణకుగాను హైదరాబాద్‌లో అత్యవసర ప్రాతిపదికపై అతిస్వల్ప వ్యవధిలో పది మెగావాట్ల ఉత్పాదక శక్తిగల రెండు గ్యాస్‌టర్బైన్‌సెట్లను ఏర్పాటు చేశారు. (3) కొత్తగూడెం పవర్‌హౌస్‌లో పని, రామగుండంలో 62.5 మెగావాట్ స్టేషన్ నిర్మాణంపని మరుకుగా సాగుతున్నాయి. మూడవ ప్రణాళిక కాలంలో మరో 733 గ్రామాలను, 15543 పంపుసెట్లను విద్యుదీకరణ చేశారు. వ్యక్తిగత విద్యుచ్ఛక్తి వినియోగం 23 యూనిట్లకు పెరిగింది.

1967-69 లో

1966—67 సంవత్సరంలో తెలంగాణాలో రు 9 కోట్ల 39 లక్షలు ఖర్చు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తిపై చేసిన ఖర్చులో యీ మొత్తం 35 శాతం. అదనంగ 236 గ్రామాలకు, 3532 పంపుసెట్లకు విద్యుత్తును సరఫరా చేశారు. కొత్తగూడెం పవర్ హౌస్‌లో 60 మెగావాట్ల శక్తిగల రెండు యూనిట్లు పనిచేయడం ప్రారంభించాయి. కొత్తగూడెం నుంచి హైదరాబాద్‌కు 132 కె. వి. లైన్‌ల ద్వారా కొత్తగూడెం విద్యుత్‌ను హైదరాబాద్‌కు సరఫరా చేయడంతో, యీ ప్రాంతంలోని విద్యుత్ కొరత పూర్తిగా తీరిపోయింది.

కాకినాడ రేవు అభివృద్ధి

న్యూఢిల్లీ, మార్చి 21: రూ 2.51 కోట్ల వ్యయంతో కేంద్ర ఏజెన్సీగా కాకినాడ రేవు అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించిందని పౌరశాఖామంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు. శ్రీ గాది నాగన్న గౌడ ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానంలోనూ, రేవుకు సంబంధించిన పథకం వివరాలను పరిశీలిస్తున్నామన్నారు.

అభివృద్ధి చేసినట్లయితే పని జరిగిన తరువాత సాలుకరి 11 లక్షలు మిగలు ఉండగలదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదన్నారు.

సైనిక వ్యూహంలో ప్రవీణుడు మానక్‌షా

ధర్మతేజను రప్పించే చర్యలు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 21: ప్రస్తుతం కోస్టారికాలో ఉన్న డాక్టర్ ధర్మతేజను, ఆయన భార్యను స్వదేశానికి రప్పించడానికి సంబంధించిన చర్యలు చివరి దశలో ఉన్నాయని విదేశాంగ మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

కోస్టారికా సుప్రీంకోర్టు సలహా కోస్టారికా ప్రభుత్వానికి అందగానే డాక్టర్ తేజను రప్పించే ఏర్పాట్లు జరుగుతాయని ఆయన అన్నారు.

పత్రాలు హిందీలో ఉండాలనేటటువంటి అర్థంలేని అభ్యంతరాలను లేవదీయడం ద్వారా డాక్టర్ తేజ వ్యవహారాన్ని ఆలస్యం చేయించడానికి యత్నిస్తున్నట్లు ఆయన ఒప్పుకొన్నారు.

డాక్టర్ తేజ దేశం నుంచి పలాయనంచిత్తగిస్తున్నట్లు తెలిసి కూడా ఆయన ప్రయాణాన్ని నిరోధించడానికి ప్రభుత్వం చర్య తీసుకోలేదని ఆలోచిస్తూ, ఎంత మంది మంత్రులకు ఆయన దగ్గరి నుంచి బహుమతులు అభించాయని శ్రీ రాజనారాయణ్ అడిగారు.

ఈ సమస్యకు లంచి పరిష్కే సమాధానం ఇవ్వాలని సభాపతి అడ్డు చెప్పేప్పటికి శ్రీ రాజనారాయణ్ సమాధానం కోసం ఎట్టుబట్టారు.

శ్రీ తేజా 1966 జూన్ 4న దేశం నుంచి వెళ్లి పోవడానికి ముందు ఆయనపై ఎలాంటి ఆరోపణలు లేవని విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ చెప్పగా మంత్రి సగం నిజం, సగం అబద్ధం చెబుతున్నారని శ్రీ రాజనారాయణ్ కోపంతో అన్నారు.

డాక్టర్‌తేజను వెనుకకు రప్పించడంలో శాసన విఫలమైనందువల్ల ఆయన క్రింద పనిచేసిన ఉద్యోగులను, మేనలుల్లి ఆయన్ను రప్పించేందుకు సహకరించాలని శ్రీ భూపేష్ గుప్తా సూచించారు.

ఈ సందర్భంలో లోకసభ సభ్యుడు శ్రీ తిరువళరావు చేరాను శ్రీ గుప్తా ప్రస్తావించగా కాంగ్రెసు సభ్యుల నినాదాల కేకలు చేశారు.

సరిహద్దులో చైనా ప్రమాదం

[illegible] వ పేజీ తరువాయి

చైనాలోపల ఏమి జరుగుతున్నదో యే ఒక్కరికీ నిజంగా తెలియదని, బహుశా మావో సెటుంగ్‌కు కూడా తెలియదని, చె[illegible] విప్లవంలో [illegible] పోవుటలైనవారు ఎవరూ లేరని చాలా మంది నిపుణులు ఒప్పుకున్నారు. ఎక్కడ చెలిబుచ్చిన అభిప్రాయాలు దక్షిణ, ఉత్తర ధ్రువాల్లా వున్నాయి. కాని చైనా సాంస్కృతిక విప్లవం, దాని పరిణామాల గురించి భాష్యాన్ని తలా ఒక విధంగా చెప్పినప్పటికి, మావో హయాంలో స్థిరత్వం లేదని, మావో మరణానంతరం నిపుణులు కనిపించారు కూడా ఈ విషయాన్ని పెద్ద చర్చ లేకుండానే పేర్కొనగలరని వారు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు మాత్రం కన్పిస్తోంది.

నిక్సన్‌కు ఎడ్వర్డ్ కెనెడీ విజ్ఞప్తి

ఇదిలా ఉండగా సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడి గతరాత్రి అధ్యక్షుడు నిక్సన్‌కు ఒక విజ్ఞప్తి చేస్తూ చైనాను దవుత్య, రాజకీయ, ఆర్థిక రంగాలలో ఏకాకిగా ఉంచే విధానాన్ని విడనాడవలసిందిగా సూచించారు.

అమెరికా—చైనా సంబంధాలపై జరిగిన జాతీయ సమావేశంలో శ్రీ కెనెడి మాట్లాడుతూ యిప్పటి అమెరికా విధానం కొనసాగడంవల్ల శత్రుత్వం పెరగడమే కాకుండా పరస్పర వినాశకాశాలు కూడా ఎక్కువవుతాయని హెచ్చరించారు.

సమితిలో చైనా ప్రవేశానికి అమెరికా తన వ్యతిరేకతను విడనాడాలని ఆయన కోరారు.

చైనాలో కాన్సులర్ కార్యాలయాలను ప్రారంభించడానికి సంసిద్ధతను ప్రకటించాలని, దవుత్య సంబంధాలను ఏర్పాటు చేసుకొనడాన్ని గురించి చర్చలు జరపడానికి, వాషింగ్టన్, పెకింగ్‌ల మధ్య వార్సా చర్చల పునః ప్రారంభానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తైవాన్ నుంచి అమెరికా తన సేనలను ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు.

భీహార్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఓటుమి

ముందే ప్రతిపక్షాల నిష్క్రమణ

పాట్నా, మార్చి 21: బీహార్‌లో కాంగ్రెసు నాయకత్వంగల మిశ్రమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తెచ్చిన అవిశ్వాస తీర్మానం నిన్న శాసన సభలో వీగిపోయింది.

అంతకుముందు తీర్మానంపై మాట్లాడటానికి సభాపతి తగినంత వ్యవధి యివ్వలేదనే సాకుతో ప్రతిపక్షాలవారు సభనుండి నిష్క్రమించారు.

ముఖ్యమంత్రి తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానమివ్వడానికి లేచినిల్చగానే, మిశ్రవాద కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు సునీల్‌ముఖర్జీ ఎస్. ఎస్. పి. సభ్యుడు రామానందతివారీలు తీర్మానంపై మాట్లాడటానికి ఇంకా ఎక్కువ వ్యవధి యివ్వాలని కోరారు.

తీర్మానంపై 4 గంటలకు వోటు తీసుకోవాలని, కాగా ముఖ్యమంత్రి సకాలంలో జవాబు యివ్వాల్సి ఉన్నదని, సభాపతి మండల్ చెప్పారు.

అంతటితో ప్రతిపక్ష సభ్యులు ముఖ్యమంత్రి ప్రసంగం సాగుతుండగా అడగడుగునా అభ్యంతరాలు పెడుతూ [illegible] కేకలు ప్రారంభించారు. ప్రభుత్వ పక్ష సభ్యులు ఇందుకు ప్రతిస్పందించి కేకలు సాగించారు. సభలో కొంతసేపు గందరగోళం జరిగింది.

ముఖ్యమంత్రి పీఠికి లోగక ప్రసంగం కొనసాగించడంతో ఎస్.ఎస్.పి., పి. ఎ.పి., జనసంఘ్ సభ్యులు పోడియం చేసుకుంటూ, నినాదాలుచేస్తూ సభనుంచి వెళ్ళిపోవటం మొదలు పెట్టారు. వారి వెంట పి ఎస్ పి. వి. కె. డి. లోక్‌తాంత్రిక్ సభ్యులుకూడా వెళ్ళిపోయారు.

సభనుండి వెళ్ళిపోయేముందు పి. ఎస్. పి. అధ్యక్షుడు సంజీవయ్యరాయ్‌సింగ్, భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షుడు బిపినారాయ్‌ప్రసాద్ సీనా సభాపతి ప్రతిపక్షాలకు ఎక్కువ వ్యవధి యిచ్చివుండి వుండవలసి వుండేదని అన్నారు. సభ్యుల పోరాటం సఫీగా జరిగేట్లు చూచే బాధ్యత సభాపతిపై ఉన్నదని కూడా వారు అన్నారు.

ముఖ్యమంత్రి హరిహార్ సింగ్ తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రివర్గంలో రాంఘర్ రాజును చేర్చుకోవడంపై చాలామంది చాలా చాలా విషయాలు మాట్లాడారు. అయితే చివరిలో భీ లాపశ్వాస్ శాస్త్రి, రాంఘర్ రాజును తనమంత్రివర్గంలో ఎలా చేర్చుకున్నాడో అని నేను అడుగుతున్నాను అన్నారు.

మెజారిటీ పార్టీ నాయకుడుగా తనను మంత్రివర్గం ఏర్పాటు చేయవలసిందిగా గవర్నర్ అప్పగించడాన్ని ముఖ్యమంత్రి సమర్థించారు. శాసన సభలో మిగతా పార్టీలకన్నా ఎక్కువ స్థానాలు సాధించినది తమపార్టీయేనని అన్నారు.

జీవితాంతంవరకు రాష్ట్రానికి సేవచేయాలనే తన ఆకాంక్షనని తనకు శాసన సభలో మెజారిటీ లేదని తేలిన మరుక్షణం పదవిలో ఉండబోనని స్పష్టం చేశారు.

అంతకుముందు చర్చలో శ్రీ తివారీ, ఈ ప్రభుత్వానికి మెజారిటీ లేదని పైవారిటీ ప్రభుత్వం ఒక్క నిమిషంపాటైనా అధికారంలో ఉండటానికి వీలులేదని అన్నారు.

కలకత్తా హైకోర్టు తీవ్రంగా విమర్శించిన వ్యక్తులను ఈ మంత్రివర్గంలో చేర్చుకున్నారని, ఇటువంటి వాళ్ళతో ప్రభుత్వం నడపడం ఇష్టంలేనే లోగడ భోలాపశ్వాస్ శాస్త్రి రాజీనామా ఇచ్చారని ఆయన అన్నారు.

రాంఘర్‌రాజును మంత్రివర్గంలో చేర్చుకోవడంపై కాంగ్రెసు అధిష్టానవర్గం లోనే పెద్దలగాదా ఏర్పడిందని కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయంపై లక్ష్యంగా తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యంతో నామా కూడా చేశారని శ్రీ తివారీ అన్నారు.

కాంగ్రెస్ [illegible] ఎన్నికలు [illegible] కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, ఈ ప్రభుత్వంపై 5 కోట్ల బీహార్ ప్రజలకు విశ్వాసంలేదని అన్నారు.

ముఖ్యమంత్రి సంగతి ప్రస్తావించి, హరిహార్ సింగ్ 12 ఏళ్ళక్రితం కాంగ్రెస్ పార్టీని వదిలిపోయారని, ఈ లోగా అనేక పార్టీలు మారారని చివరకు తన జీవితం చరమఘట్టంలో ముఖ్యమంత్రి పదవిని చేపట్టేందుకే కాంగ్రెస్‌లో చేరారని శ్రీతివారీ ఆరోపించారు.

శ్రీ భీ లాపశ్వాస్ శాస్త్రి తీర్మానాన్ని బలపరుస్తూ పీఠికి సంతోత్తరలో ఈ ప్రభుత్వం పోవాలని అన్నారు.

దొడ్డిలోపడ్డతులను గవర్నర్ ఈ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, ప్రజాస్వామ్యాన్ని గవర్నర్‌ఖానేవాలానీ శ్రీ శాస్త్రి విమర్శించారు.

ఈ మైనారిటీ ప్రభుత్వాన్ని నెలకొల్పడం రాజ్యాంగరీత్యా ఘోరమైనదని, ఇందుకు గవర్నరే బాధ్యులు, ఆయన పక్షపాతిగా వ్యవహరించారు. పదే పదే అభ్యర్థించినా ఫిబ్రవరి 18, 25 తేదీల మధ్య నాకు ఇంటర్వ్యూ కూడా ఇవ్వలేదు అని శాస్త్రి అన్నారు.

లాల్‌నారాయణ్ త్యాగి, కిదల్ ప్రసాద్‌గుప్తా (ఇద్దరు కాంగ్రెస్) మాట్లాడుతూ, శ్రీ పశ్వాస్‌శాస్త్రి గవర్నర్‌పై విందులు చేశారు, గవర్నర్ సభలో సభ్యుడుకాదని, ఆయన జవాబు చెప్పడానికి కూడాలేదని అభ్యంతరం చెప్పారు. వ్యక్తిగతంగా గవర్నర్‌ను విమర్శించలేదనీ గవర్నర్ వ్యక్తికాదు. ఆయన ఒక సంస్థలని శ్రీ పశ్వాశాస్త్రి అన్నారు. గవర్నర్ చర్యపై సభ్యుడు విమర్శ చేయడానికి వీలులేదని చెబుతూ శ్రీ శాస్త్రి అన్నమాటలన్నీ రికార్డునుంచి సభాపతి తొలగించి చేశారు.

అమలాపురంలో దొమ్మీ: ఒకనికి గాయాలు

అమలాపురం, మార్చి 21: కళాశాలలో జరుగుతున్న ఆంధ్రవారోత్సవాలకు హాజరయిన 17 రాత్రి తిరిగివస్తుండగా ఎస్. కె. బి. ఆర్. కళాశాల సమీపంలో యల్లామల్లేశ్వరరావును ఎవరో బాగా గాయపరచివోయారు. మల్లేశ్వరరావును ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. అతడు క్రమంగా కోలుకొనుచున్నాడు. కళాశాలప్రిన్సిపాల్ శ్రీ జి. పి. రామేశం నుంచి సమాచారం చేరగానే డి. ఎస్. పి. శ్రీ ఎం. ఎ. అన్సారీ పట్టణసబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ సోమరాజు హుటాహుటిని అక్కడకు వెళ్ళారు. దుండగులు పరారీలో ఉన్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

దినఫలం

నూతన వ్యవహారాలకు: మార్చి 22 శనివారం—ఉదయం గం 10.59 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు. 23 ఆదివారం—మధ్యాహ్నం గం 12.37 వరకు తిథిమంచిది. తరువాత మంచిదికాదు. మధ్యాహ్నం గం. 2.29 వరకు నక్షత్రంమంచిదికాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు: మార్చి 22 శనివారం—ఉదయం గం 10.59 వరకు తిథిమంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు. (మధ్యాహ్నం గం 12.17 వరకు ధ్వాంక్ష యోగం మంచిదికాదు. తరువాత ధ్వజ యోగం మంచిది.) 23 ఆదివారం—మధ్యాహ్నం గం 12.37 వరకు తిథి మంచిది.

జన్మదినఫలం: మార్చి 22—ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో క్రమాభివృద్ధినిసాధించగలరు. ఇదివరకు మీయెడల ముభావంగా ఉన్నవారుకూడా యిప్పుడు మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. ఆర్థికంగా మీ స్వంత వ్యవహారాలు బాగానేవున్నా, యితరుల నిమిత్తం శ్రమపొందవలసి వస్తుంది. ఉద్యోగంలో మీకు మున్ముందు ఉపయోగించగల హక్కులు వస్తాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. తీర్థయాత్రలు చేస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

22-3-1969 శనివారం

శ. సం. 1891 చైత్రమాసం—1

మార్చి 26న మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటు

మిశ్రా నాయకత్వం విషయమై అటార్నీ జనరల్ సహా పొందాని నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 21 : మధ్యప్రదేశ్‌లో రాష్ట్ర శాసన సభ రద్దు కాకపోతే బహుశా మార్చి 26 వ తేదీన కాంగ్రెసు ప్రభుత్వంగాని లేదా కాంగ్రెసు నాయకత్వానగల మిశ్రాను ప్రభుత్వంగాని ఏర్పడే అవకాశాలు కనబడుతున్నాయి.

శాసన సభలో తగిన మెజారిటీ సంపాదించుకున్న కాంగ్రెసు శాసన సభా పార్టీ నాయకుని గవర్నర్ అభ్యర్థించాలని కేంద్ర నాయకత్వం అభిప్రాయపడుతున్నది.

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు విన్న సాయంత్రం ఇక్కడ సమావేశమై మధ్యప్రదేశ్ పరిణామాలను గురించి చర్చించింది. శ్రీ డి. పి. మిశ్రాను ఎన్నికల పిటిషను గురించి మధ్యప్రదేశ్ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులో ఇరకాటాన్ని ఇచ్చిన స్టే గురించి అటార్నీ జనరల్ సలహా తీసుకునేవరకు పార్లమెంటరీ బోర్డు తన నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నది.

శ్రీ మిశ్రా మూడవ సారి అటార్నీ - జనరల్ సలహా తీసుకోవాలని బోర్డు నిర్ణయించింది. అటార్నీ జనరల్ నేటికి ఢిల్లీ చేరుకుంటారు. అప్పటికి గవర్నర్ శ్రీ జి. సి. రెడ్డి కూడా ఢిల్లీ చేరుకుంటారు.

మధ్యప్రదేశ్‌లో ఎరిగాలాల త్వరితంగా మారిపోతున్నందున న తిరిగి అడివారంనాడు రాత్రి సమావేశం జరుపాలని పార్లమెంటరీ బోర్డు నిశ్చయించింది.

కాంగ్రెసు పార్టీయే స్వయంగా మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయాలా లేక కొత్తగా ఏర్పడిన ప్రోగ్రెసివ్ గ్రూపులోనో లేకపోతే లిబరలులతోనో కలిసి మంత్రివర్గం ఏర్పాటు చేయాలా అన్న విషయాన్ని గురించి అదివారం సమావేశంలో నిర్ణయాలు తీసుకుంటుంది. రాష్ట్ర శాసన సభా పార్టీకి ఎవరు నాయకుడుగా వుండాలన్న విషయమై కూడా అప్పుడే నిర్ణయం తీసుకుంటుంది.

మంత్రివర్గం ఏర్పాటు సమస్య క్లిష్టమైనదే కాదు, కాని నాయకుని ఎన్నిక సమస్య క్లిష్టమైనదని భావిస్తున్నారు. శ్రీ డి. పి. మిశ్రా నాయకుడుగా కొనసాగడానికి వ్యతిరేకంగా అటార్నీ జనరల్ సలహా వస్తే నాయకుని ఎన్నిక పెద్ద సమస్యగా తయారవుతుంది.

మాజీ లోక్ సభ సభ్యులు శ్రీ జి. ఎస్. సింగ్ నాయకత్వాన గల 19మంది కాంగ్రెసు పార్టీలోకి తిరిగి చేరుకోవడంవల్ల రాష్ట్ర కాంగ్రెసులో అప్పుడే విభేదాలు తలెత్తాయి. పరిస్థితి ఈ విధంగావుంటే శ్రీ మిశ్రాకు వారి నువ్వి ఎన్నుకోవడంలో విభేదాలు తీవ్రతరం కాగల నని భావిస్తున్నారు.

శ్రీ మిశ్రా పార్టీ నాయకుడుగా కొనసాగ జి. ఎస్. సింగ్ నాయకత్వాన గల 19 సభ్యులు, కాంగ్రెసులో మరి కొందరు సభ్యులు గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. కొంత మంది సభ్యులు అధికార పక్షాన్ని కలుసుకుని, రాష్ట్ర పార్టీ సమస్యకోసం కొత్త నాయకుని నిర్ణయించవలసిన అవసరమని సూచించారు.

ఇవి ఆయా రామ్ గయారామ్‌ల రోజులు కాబట్టి ప్రోగ్రెసివ్ గ్రూపుతో కలసి కాంగ్రెసు పార్టీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని తానుభావిస్తున్నానని శ్రీ డి.పి. మిశ్రా చెప్పారు.

జి. ఎస్. సింగ్ వర్గంలోని (19 మంది) ఇద్దరు శాసన సభ్యులను కాంగ్రెసులోకి తిరిగి చేర్చుకున్నందుకు శ్రీ మిశ్రా తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ ఇద్దరు సభ్యులు తీవ్రమైన నేరాలు చేసినవారని ఆయనన్నారు. ఈ సభ్యులకు సంబంధించిన సమాచారాన్ని అందజేస్తే వారిపై తగు చర్య తీసుకోగలమని పార్లమెంటరీ బోర్డు, శ్రీ మిశ్రాకు హామీ ఇచ్చింది.

కొన్ని సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక్షంగా మధ్యప్రదేశ్‌లో రాష్ట్ర కాంగ్రెసు శాసన సభా పార్టీ శ్రీ మిశ్రా కొనసాగుతూ, ముఖ్యమంత్రి పదవికి మరొక వ్యక్తిని నియమించడం అనే ప్రతిపాదన గురించి పార్లమెంటరీ బోర్డు చర్చించినట్లు తెలియవచ్చింది. తనకు వారసునిగా శ్రీ మిశ్రాయే ఎవరినైనా నియమించాలని కొంతమంది సభ్యులు సూచించారు. తాను తన వారసుని నియమిస్తే పార్టీ సభ్యులతో నాలుగింట మూడువంతులమంది అంగీకరిస్తారన్న నమ్మకం తనకు కలదని శ్రీ మిశ్రా చెప్పారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు విన్న దాదాపు గంటసేపు సమావేశమై మధ్యప్రదేశ్ రాజకీయాలను చర్చించింది. ప్రత్యేక అధ్యయనం మీద శ్రీ డి. పి. మిశ్రా ఈ సమావేశానికి హాజరైనారు. ముఖ్యమంత్రి పదవి స్వీకరానికి తనకుగల అవకాశాలను వివరించినట్లు తెలుస్తున్నది.

నిన్నటి సమావేశంలో శ్రీమతి ఇందిరా గాంధి శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, వై. బి. చవాన్, కామరాజ్, జగ్జీవన్‌రాం, ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, కార్యదర్శి సదికలీ పాల్గొన్నారు.

నిన్నటి సమావేశానంతరం శ్రీ నిజలింగప్ప విలేకరులతో మాట్లాడుతూ, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ తన బాధ్యతను విస్మరించదన్నారు.

తాను నాయకుడుగా వున్నప్పుడు గత సార్వత్రిక ఎన్నికలకు ముందు మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసు మంత్రివర్గం పతనమైందని, కాని ఇప్పుడు తాను సంయుక్త విధాయక దళ మంత్రి వర్గాన్ని దానితోపాటు సంయుక్త దళాన్ని పడగొట్టాలని తన కర్తవ్యం నెరవేర్చి నట్ల సంతోషం తనకు కలదని శ్రీ డి. పి. మిశ్రా అన్నారు.

మధ్యప్రదేశ్ రాజకీయాలలో కొనసాగాలన్న కోరిక నాకులేదు. లోక సభకుగాని, రాజ్యసభకు గాని రాదలచాను.

కాని రాష్ట్ర పరిస్థితులు చక్కబడేవరకు రాష్ట్రంలోనే వుండమని శాసన సభా పార్టీ నన్ను కోరుతున్నది, అని ఆయనతెలిపారు.

అధిష్ఠానవర్గంపై విమర్శ

భోపాల్, మార్చి 21 : కాంగ్రెసు పార్టీలోకి శ్రీ జి. ఎస్. సింగ్‌సు అయన అనుచరులైన 19 మంది సభ్యులను తిరిగి చేర్చుకున్నందుకు మధ్యప్రదేశ్ కాంగ్రెసు శాసన సభ పార్టీలోకి కొన్ని కొత్తగా పని చేయవలసి కొంతమంది కాంగ్రెసు అధిష్ఠానవర్గాన్ని విమర్శించినట్లు తెలియవచ్చింది.

అధిష్ఠానవర్గం కాంగ్రెసు శాసన సభా పార్టీతోగాని, ప్రదేశ్ కాంగ్రెసుతోగాని సంప్రదించకుండా శ్రీ జి. ఎస్. సింగ్ వర్గాన్ని పార్టీలో చేర్చుకోవడం జరిగిందని ఈ సభ్యులు విమర్శించారు. కాంగ్రెసు శాసన సభా పార్టీ సభ్యులు, ప్రోగ్రెసివ్ గ్రూపు సభ్యులు జరిపిన సంయుక్త సమావేశంలో అధిష్ఠానవర్గంపై విమర్శించడం జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెసు శాసన సభా పార్టీ తన నాయకుడు శ్రీ ఎస్. సి. శుక్లా, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. జి. బర్వాలజైనారు.

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశానంతరం శ్రీ జి. ఎస్. సింగ్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ మొరార్జీ దేశాయ్‌లను కలుసుకుని సంభాషణలు జరిపారు.

నిన్న ఉదయం ఈయన శ్రీ చవాన్‌ను, శ్రీ జగ్‌జీవన్‌రామ్‌ను వేరువేరుగా కలుసుకుని చర్చించారు.

మెస్సు కాంగ్రెసులో తిరిగి ప్రవేశించిన శ్రీ జి. ఎస్. సింగ్, శ్రీ శారదాచరణ తివారి, శ్రీ మూల్‌చంద్ దేశ్‌లహరాలు శ్రీయుతులు నిజలింగప్ప, మొరార్జి దేశాయ్, కామరాజ్, వై. బి. చవాన్, జగ్‌జీవన్‌రామ్, దినేష్‌సింగ్‌లను విడివిడిగానగాని, లేక సంయుక్తంగానగాని కలుసుకుని సంభాషణలు జరిపారు.

బి. వి. ఎస్. ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

నుండిమంది తెలంగాణా కాంగ్రెసు శాసన సభ్యులు ప్రభుత్వం అలజడిచేత విధాన్ని అవలంబిస్తున్నదని దానిని ఖండిస్తూ, రాజీనామా ఇవ్వనుంగా కొన్నిమంది విద్యార్థులకు మాత్రమే పరిమితమై ఉండని భావించడం సరికాదని అలాంటి లోపాన్ని విచ్ఛిన్నకర పరిణామాలకు దారితీస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ దారాలు అన్నింటి ప్రేమముఖ్యం ఏమిటి ?

జనవరి 19 ఒప్పందంపై సంతకాలు చేసినవారిలో శ్రీ అంజయ్యతో ప్రారంభించి ఒక మంత్రి, తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షులు, ఉపకులపతులు, ఎస్. ఎస్. సి., రిటైర్డ్ జడ్జీలు తమ పదవులను త్యజించారు. జనవరి 19 లక్షిలక్ష్మి ఒప్పందంవల్ల ప్రయోజనం ఉంటుందని, వీరు తమను నివారిస్తుందని అభిప్రాయం యింకా పరిశీలనలోనే నడవా ?

మంత్రివర్గంలో లేదా ప్రభుత్వంలో సభ్యులుగా ఉంటూ ప్రభుత్వ వ్యతిరేక అభిప్రాయాలు శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ కలిగి ఉండడం, రాజ్యాంగబద్ధమేనా ? తన అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించేటానికి రాజీనామా చేయాలి లేదా వెనువెంటనే ఆయన రాజీనామా చేయాలని అయనను ముఖ్యమంత్రి కోరాలి.

జనవరి 19 న జరుగబోయే అభివృద్ధి ఒప్పందం సమస్త వివాదాలకు పరిష్కార మార్గం కాదని నేను అనుమానిస్తాను, ఆ అనుమానం నిజమైనదని 1956 పెద్దల ఒప్పందాన్ని ఉల్లంఘించడం సమస్యకు ప్రారంభదశలో మొదలైందని శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ప్రభుత్వంపై ఆరోపణ చేస్తున్నారు. తెలంగాణా సమస్యపరిష్కారం చేయడానికి శ్రీ కుమార్ లలితోను ఆ సమస్యపై సమాచారాన్ని పరిశీలించేటట్లు వారు కోరారు. ఆంధ్రమంత్రివర్గ సభ్యులు తెలంగాణావారిపై పైచేయిగా ఉన్నందున సమస్యకు కొనసాగడం అసాధ్యం అన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తపరుస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సభ్యుల సంఖ్య 60 : 40 శాతంతో నిర్ణయించిన 1956 పెద్దల ఒప్పందంపై వారు ఎందుకు సంతకం చేశారో తెలుసుకోవాలి ?

రాబడుల విషయంలో సర్దుబాటు విషయంలో ఆయా మంత్రులు తమను సరిగా చూడలేదన్నది ఆంధ్రుల ఫిర్యాదు. ఏ ప్రాంతవారికయినా చేర్పులు జరగడం యీ స్థితిలోనలు పరిష్కారం కాదని నేను మనవి చేస్తున్నాను.

ఆ రూపు ప్రాంతాల వాదాలను సర్దుబాటు విషయం గానీ, అదాయం విషయంలోగాని ఒకరికి లేదా అందరికి సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు లేదా ప్రజలకు నివేదించాలి. వారి నిర్ణయాలకు కట్టుబడి ఉండాలి. ఆవిధంగా ఏర్పాటు కావలసిన పరిష్కరించాలి. కేంద్రం ఆ విధంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కాశ్మీర్ రాజకీయ ప్రతిపత్తిపై చర్చకు ఎజెండా లేదు

లోక్‌సభలో మంత్రి విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 21 : ప్రభుత్వం కాశ్మీర్ యొక్క రాజకీయ ప్రతిపత్తి గురించి ఎవరితోనైనా సరే యోచనమాత్రం చర్చించలేదని అందుకు కారణం అది భారతదేశపు అంతర్భాగం అనటమేనని హోం శాఖా సహాయ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో లోక్ సభలో ప్రకటించారు.

ప్రజల రాజధానులలో భారత ప్రభుత్వం కాశ్మీర్ రాజకీయ హోదాపై చర్చలు చేపట్టవుండే అవకాశం కలిగి వున్నదేనా, దీనివల్ల జమ్మూ కాశ్మీర్ ప్రజలలో అసంతృప్తి ఆగ్రహం కలుగుతున్నదని శ్రీయుతులు కే. పి. తిరువాడ, కె. రుల్. గుప్తాలు అంతకుముందు ఆరోపించారు.

లోగడ ఏమి జరిగిందన్న ప్రశ్నే లేదని, ఇకముందు మాత్రం ప్రభుత్వం యోచిస్తోన్న కాశ్మీర్ రాజకీయ ప్రతిపత్తిపై ఎట్టి చర్చ ఏర్పాటు కాదని, ఇంతవరకు కాశ్మీరీలను భారత అంతర్భాగంగానే భావిస్తూ ఎప్పుడు ప్రభుత్వం ఇక ముందు కూడా అంతే చేస్తుందని అని శ్రీ విద్యాచరణ్ శుక్లా వివరించారు. శ్రీ పరాకోపిశాస్త్రి ప్రశ్నకు సమాధానం చెప్తూ షేకు అబ్దుల్లా ప్రసంగాలు ప్రకటనలు ప్రభుత్వం చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని, అవసరమైన వెంటనే తగిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.

షేకు అబ్దుల్లా ఏర్పాటు చేసిన సమావేశాలు సమర్థనా పరిస్థితి కాశ్మీర్‌కు భారతీయ ఏకీభావం వచ్చిందా ? అన్న ప్రశ్నకు మంత్రి లేదని జవాబు చెప్పారు.

అటుతర్వాత సభవారు షేకు అబ్దుల్లా, ఫరూకుల ప్రసంగాలు, ప్రకటనల మీదనే అరగంటసేపు చర్చించారు.

శ్రీ బలరాజ్ పురీ శ్రీ విద్యాచరణ్ శుక్లా కాశ్మీర్‌పై వెల్లడి చేసిన వైఖరిని హర్షించారు కాని ఈ విషయాన్ని విదేశాల మంత్రిగాని లేదా ప్రధాన మంత్రిగాని కాదు కుండా వుండాలి అని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఆయన శ్రీ ఫరూకు పాకిస్తాను కాశ్మీర్‌కు పాపాన్ని ప్రకటనను ప్రస్తావించారు. సమితి ప్రధాన కార్యదర్శికి శ్రీ ఫరూకు కాశ్మీర్ శాసన సభ యోచించగల బిల్లు న్యాయశాస్త్ర సమ్మతమైనట్లు అవుతుంది అని తంతి పంపిన మాట నిజమేనా ? అది మన అంతర్గత వ్యవహారాలలో వెలుపలి జోక్యం కోరటంకాదా? అని కూడా ప్రశ్నించారు. భారతీయ పౌర: డెవలప్ ఇట్ అంతే పంపే పుస్తకం లేదు" అని శ్రీ విద్యాచరణ్ శుక్లా స్పష్టం చేశారు. అయితే ఆ తంతి సమితి ప్రధాన కార్యదర్శికి పంపబడి లేదో లేదో తెలియదు అన్నారు.

షేకు అబ్దుల్లా కాశ్మీర్ సమావేశంలో ఎన్నో అభ్యంతర కరమైన ప్రకటనలు చేసినా ముఖ్యమంత్రి సారూ అలి ఏమీ అడ్డు చెప్పకపోవడానికి డాక్టర్ శ్రీ బి. కృష్ణారావు శాస్త్రి మంత్రి దృష్టి తీసుకెళ్లారు. అంటే కాకపోతే, సయ్యద్ మీర్ ఖాసిం మధ్య అభిప్రాయ భేదాలున్నాయని, వీటి కారణంగానే మీర్ ఖాసిం షేకు అబ్దుల్లాకు సర్దుబాటుదారు కాగల అవకాశాలున్నాయని కూడా ఆయన హెచ్చరించారు. అయితే నార్వేజియన్ సభ్యుడు పూహోగానాలు మాత్రమే సమావేశం మంత్రి శ్రీ వై. బి. చవాన్ చొక్కం కొనుక్కున్నారు.

రాజస్థాన్ శాసనసభ: ప్రతిపక్షాల బహిష్కారం

జైపూర్, మార్చి 21 : బలి కమీషన్ నివేదికపూర్తిగా ప్రభుత్వం ఆమోదించే వరకూ, శాసన సభకు హాజరు కారాదని, శాసన సభలో ప్రతిపక్ష సభ్యులు యూనిమైర్—ఒక్క ఇండిపెండెంటు మినహా—ఇవాళ సంపూర్ణ సమావేశాలను బహిష్కరిస్తున్నారు.

తాము అంతా శాసన సభ భవనం చుట్టూ తిప్పి చేస్తామని ఎస్. ఎస్. పి. పర్గిల్ నాయకుడు రామకిషన్ చెప్పారు.

శాసనసభను బహిష్కరించిన ప్రతిపక్ష సభ్యులలో, ప్రతిపక్ష నాయకుడు మహర్వాల్ అర్జున్‌సింగ్, కోలుమహారాణి శివకుమారి ఉన్నారు. సీపీఐ, శాసనసభ సెంట్రల్ హాలుకు ఎదురుగుండా తిష్ఠవేశారు.

తమ ఈ బహిష్కరణ, బలి కమీషన్ నివేదికను ప్రభుత్వం ఆమోదించేవరకూ, నిరవధికంగా కొనసాగుతుందని ప్రతిపక్షం ప్రతినిధి ఒకరు చెప్పారు.

బలి కమీషన్ నివేదికపై ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అభిప్రాయాలు వచ్చేవరకూ, ఒక నిర్ణయాన్ని ప్రకటించడానికి వీ. వీ. ఎస్. రాజస్థాన్ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోజాలదని ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా అన్న తరువాత ప్రతిపక్షాల సభ్యులు యూనిమైర్ బయటికి వెళ్లిపోయారు. 1967 మార్చి 7 కాల్పులు జరిగిన జోహాన్‌బజార్ ప్రాంతంలో ఉత్తరప్రదేశ్ పోలీసు చటాలన్ని ఉంచడం జరిగింది. ఆ కాల్పులను గురించే బెరికమీషన్‌ను విచారణకు నియమించారు.

ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా పోలీసు కాల్పులు జరిపించడం అంటే తనకు పరదా కాదని, తన 17 ఏళ్ల పరిపాలనలో ఒక్కరు కూడా పోలీసు కాల్పులవల్ల చనిపోలేదని సగర్వంగా చెప్పగలనని అన్నారు.

జనసంఘం సభ్యుడు శ్రీ బ్రిజ్‌రాజ్‌సింగ్ షెఖావత్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా, బలి నివేదిక పరిశీలించడానికి ప్రభుత్వం పార్టీలు సభ్యులతో ఒక అధికార సంఘాన్ని నేనేనట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

జస్టిస్ చంద్ర అగర్వాల్ హైకోర్టు న్యాయమూర్తి భగవతీప్రసాద్ తీర్పుపై, ఒక నిర్ణయాన్ని ప్రకటించడానికి వీ. వీ. ఎస్. విచారించారు.

సరిహద్దులో సైనిక బలగాన్ని చైనా ఆక్రమించుకోనే అవకాశం

తెలంగాణాలోని ఆంధ్ర ఉపాధ్యాయుల విద్యామంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 20 : తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగంలో వున్న ముస్లిం కాని ఉద్యోగులకు తొలగింపులు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు ఫలితంగా తెలంగాణా నుంచి 1600 మంది ఆంధ్ర ఉపాధ్యాయులు వెళ్ళిపోతున్నారని విద్యా మంత్రి శ్రీ పీ.వి. నరసింహారావు ప్రకటించారు.

ప్రశ్నోత్తర సమయంలో శ్రీ డి. ఎస్. సంజయ్యా (ఉపాధ్యాయ) అడిగిన ప్రశ్నకు సమాధానంగా విద్యామంత్రి పైవిధంగా సమాధానం చెప్పారు.

ఇప్పటికి స్థానిక సంస్థలలో 91 మంది, ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగులు మాత్రమే ఉత్తర్వు జారీలతో తొలగించటం జరిగిందని మంత్రి తెలియజేశారు.

మిగతావారు చాలామంది హైకోర్టులో రిట్ పిటిషన్లు దాఖలు చేసి ఉత్తర్వులు నిలిపివేయించుకున్నారని, తరువాత హైకోర్టు తీర్పు ప్రకటించిందని, అయితే సుప్రీంకోర్టు వరకు వెళ్ళి స్టే తెచ్చిందని ఆయన వివరించారు.

తెలుగులో భాషాప్రవీణ, విద్వాన్ పరీక్షలకు ఎం. ఏ. డిగ్రీలో సమానంగా పరిగణించాలని మూడవ విషయంలో రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని విద్యా మంత్రి శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

భారతదేశం తన సరిహద్దులు [illegible]

[illegible] పెద్ద [illegible] పటికీ సరిహద్దులకు చేరువగా [illegible] ఆక్రమించుకోవచ్చునని అని [illegible] చెప్పాడు.

[illegible] నిపుణుని పేరు డాక్టర్ వాల్టర్ కూబర్. [illegible] నిపుణుల [illegible] ఛైనా [illegible] నిపుణుల అభిప్రాయాలు పరిశీలనే [illegible] వారు [illegible] ఛైనా సంబంధాలపై ఏర్పాటు చేసిన బృందపు స్వతంత్రతపై డాక్టర్ కూబర్ [illegible] పత్రికలో [illegible] ఈ [illegible] పెద్ద ఎత్తున దాడి [illegible] ఛైనాకు గల సైనికులకు సంబంధించినంతవరకు గణనీయమైన పరిమితులు మాత్రం ఉన్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితులు ప్రకారం ఛైనా వాస్తవ సమస్యలన్ని సోవియట్ యూనియన్‌తో ఆ దేశానికి గల సరిహద్దు వివాదాన వున్నట్లు కాకుండా ఛైనీయులు ఇరుగు పొరుగులతో ఉండు మరుగు ప్రదర్శించబడని మనం నమ్మవచ్చునని ఆయన చెప్పారు.

రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశంలో నేడు మంది పాల్గొంటున్నారు. వారందరూ దాదాపు ప్రత్యేక్షకుల అమెరికన్ నిపుణులే. నిన్నటి సమావేశంలో ఛైనా సరిహద్దుల గురించి, మరియు భద్రత గురించి, ఛైనాలో రాజకీయ దోరణుల గురించి వారు చర్చించారు.

సరిహద్దులను దాటి పెద్ద ఎత్తున సైనిక దళాలు యిప్పుడు గాని, అదృష్టవశాత్తూ గాని దీగే స్థితిలో ఛైనా లేదని వారు అభిప్రాయపడ్డారు.

వివరణల నిచ్చిన వారు తమ తమ వాదనలు సమర్థించారు. సభలో కూర్చున్నవారు వారిని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.

నిపుణుల వైవిధ్య ప్రదర్శన ఆద్యంతంగా ఆసక్తికరమైనదే, కర్రల బరితాలు అల్లరులు ఆందోళనలు, విప్లవ కథనం, చక్రవర్తి దమ్ముల కథలు కలిపి చెప్పినట్లుగా ఉన్నదని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

[illegible] 21: [illegible]

ఉగాదినాడు తెలుగు చిత్రం ప్రదర్శనం

ఆగ్రహం

సేలం, మార్చి 21: తెలుగు ఉగాదినాడు [illegible] మంది మొదలు హొసూరులో జరిగిన సమావేశం సినిమాథియేటర్లపై రాళ్ళు విసిరారు. పరిస్థితి చక్కబడడానికి పెద్దన పోలీసులపై కూడా జనం రాళ్ళు వేశారని చెప్పబడుతోంది. ఎవరికీ గాయాలు తగలలేదు. అరువాత జనం వెళ్ళిపోయారు.

జనం 300 మందివచ్చి తెలుగు సినిమా వేయనందు అడిగితే, ప్రదర్శించడానికి తెలుగు చిత్రం ఏదీ లేదని యజమానులు చెప్పారట. దానిపై జనం కోపగించారన్నారట. థియేటర్‌లో కొన్ని సీట్లు పగిలిపోయాయి. స్క్రీన్ దెబ్బతిన్నది. అలాగే సినిమా ప్రదర్శించబడలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



సమితికి నైరుతి ఆఫ్రికా పరిపాలనా బాధ్యతలు

దక్షిణాఫ్రికాకు భద్రతా మండలి విజ్ఞప్తి

న్యూయార్క్, మార్చి 21 : నైరుతి ఆఫ్రికా పరిపాలనా బాధ్యతలను సమితికి అప్పగించవలసిందిగా భద్రతా మండలి గతరాత్రి దక్షిణాఫ్రికాకు విజ్ఞప్తి చేసింది.

దక్షిణాఫ్రికా గనుక యిలా చేయడానికి వ్యతిరేకించినట్లయితే ప్రపంచ వ్యవస్థదానిపై అవసరమైన చర్యలు తీసుకొంటుందని మండలి ఒక తీర్మానంలో హెచ్చరించింది.

ఈ తీర్మానాన్ని ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా ప్రాంతాలకు చెందిన ఆరు రాజ్యాలు ప్రతిపాదించాయి.

అమెరికా, రష్యా సహా 11 రాజ్యాలు తీర్మానానికి అనుకూలంగా వోటు చేశాయి. బ్రిటన్, ఫ్రాన్సులు వోటింగ్‌లో పాల్గొనలేదు.

దక్షిణాఫ్రికా ఈ తీర్మానాన్ని జారీచేయకపోతే మండలి దానిపై ఏమి చర్య తీసుకొంటుందనే విషయం నందేహాస్పదంగా ఉన్నది. ఆ దేశక పెత్తనం అంక్షలను విధించడానికి అమెరికా వ్యతిరేకించగలదని అమెరికన్ ప్రతినిధి పేర్కొన్నారు.

బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ కార్డన్ మాట్లాడుతూ ఈ విషయంలో సమితియే మావళి లోని 7వ ప్రకరణం క్రింద తీసుకొనే చర్యలను తమ ప్రభుత్వం ఆమోదించలేదన్నారు.

గుజరాత్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఓటు పేం

అహ్మదాబాద్, మార్చి 21 : గుజరాత్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉమ్మడిగా ప్రతిపక్షాలు తెచ్చిన తీర్మానాన్ని శాసన సభ నేడు త్రోసి పుచ్చింది. తీర్మానానికి వ్యతిరేకంగా 98 వోట్లు, అనుకూలంగా 62 వోట్లు వచ్చాయి. ఇద్దరు ఇండిపెండెంట్లు (వీరిలో ఒకరు ఇటీవల కాంగ్రెస్ నుంచి వెళ్లిపోయినవారు) వోటు చేయలేదు.

ఆహారోత్పత్తిని పెంచండి

క్రాంప్టన్ యస్ యఫ్ పంపు సెట్టులు మరియు క్రాంప్టన్ స్టార్టర్లతో



క్రాంప్టన్-యస్ యఫ్ పంపుసెట్టులు: సామర్థ్యంగా ఎట్టి ఒడుదుడుకులు లేకుండా పని చేయుటకు డిజైనుకావింపబడి, క్రాంప్టన్ స్టార్టర్లతో మీ పొలాలకు నీరు పెట్టుకోడానికి విశిష్టమైనవి. అతితక్కువ ఖర్చుతో నిర్వహించవచ్చు. రిపేరీలుండవు. సాధారణ జాగ్రత్తతో విడిభాగాల పరియోయింపు అవసరముండదు. క్రాంప్టన్ మోటారులు: స్క్రీన్ రక్షణ గలవి లేక 'A' క్లాస్ ఇన్సులేషన్‌తో ఎంత మాత్రము కాదని ఎన్‌క్లోజర్ లేక పూర్తిగా ఎన్‌క్లోజ్‌డ్. 1 H.P. నుంచి 10 H.P రేటింగులవరకు 'E' క్లాస్ ఇన్సులేషన్‌తో పాను చేతచబ్బబడెవి. తయారు చేయువారు: క్రాంప్టన్ గ్రీవ్స్ లిమిటెడ్, బాంబాయి.

క్రాంప్టన్-పార్కిన్‌సన్ లిమిటెడ్, ఇంగ్లండు వారి లైసెన్సుమీద ఆనుసరించి.

SF. పంపులు—క్రాంప్టన్ మోటారులకు అనువుగా బేస్ ప్లేటులతోను వంగే ఫ్లెక్సిబుల్ కప్లింగులతోను. తయారు చేయువారు: సుబ్బయ్య హొండరీ, కోయంబత్తూరు.

క్రాంప్టన్ స్టార్టర్లు—పి తయారీ మోటారులకైనాసరే వీటిని ఉపయోగించడము నిరపాయకరము. సింగిల్ ఫేసింగ్ ప్రివెంటర్, నో-వోల్టు కోయిల్ మరియు థెర్మల్ ఓవర్‌లోడ్ రక్షణ ఏర్పాట్లుతో.

క్రాంప్టన్ భారత దేశంలో ఎక్కువగా అమ్ముడు పోయే మోటారులు.

S.F. క్రాంప్టన్ స్టార్టర్‌తో పొలాలకు నీరు పెట్టడానికి విశిష్టమైన పంపుసెట్టులు.

క్రాంప్టన్ స్టార్టర్ భారతదేశంలో వ్యవసాయదారులు ఎక్కువగా వాడేదేఇది.

మీ అవసరాలకు మీ దగ్గర ఉండే క్రాంప్టన్ డీలరును సంప్రదించండి. తేది

ది క్రాంప్టన్ ఇంజినీరింగ్ కం., (సు) లిమిటెడ్

19/66, మచిలీపట్నం రోడ్, విజయవాడ 183/184. రామ్మోహనరావు, పేరేంతలాపాడ్ (రా)

హెడ్ ఆఫీసు: 49/51, పెకండు లైను బీచ్, మద్రాసు-1.

Crompton-SF

CO-4/1969

వీలైనంత త్వరలో వంశధార నిర్మాణం

రాష్ట్రప్రభుత్వ కృషి: ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 21— శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టును వీలయినంత త్వరలో పూర్తిచేయడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తున్నదని ఫలానా తేదీలోగా చేయగలమని గడువుసూచించలేమని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 18వ తేదీన శాసనసభలో చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ సిమ్మా జగన్నాథం (డి. ఎస్) యీ ప్రాజెక్టునుగురించి ప్రశ్నించినప్పుడు ప్రస్తావన వచ్చింది.

ప్రభుత్వం త్వరలో చేపట్టకపోయి నట్లయితే అనవసరంగా ప్రజలు ఆందోళన ప్రారంభించవలసిన పరిస్థితులు ఏర్పడగలవని ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతులచ్చన్న హెచ్చరించారు.

ముఖ్యమంత్రి జవాబిస్తూ ఆందోళనలు అనవసరంలేదని, వాటివలన పనులు జరుగవని కోరారు. దీనిని గురించి అందరికీ కూలూ పాలంగానే ఉందని ఫలానాకాలంలోగా అని పూర్తిగా దర్యాప్తు జరుగుతున్నదని,— అది పూర్తి అయి ఒక పథకం రూపొందిన దానికి అన్నారు.

కేంద్రజల విద్యుత్సంఘాల ఆమోదం లభిస్తే ప్రభుత్వం ప్రారంభించడంలో ఆలస్యం ఉండదని ముఖ్యమంత్రి అన్నారు.

కొంతప్రత్యేక సిబ్బందిని నియమించి ఈ ప్రాజెక్టును ఇప్పుడు ప్రభుత్వం దర్యాప్తు జరిపిస్తున్నదని నీటిపారుదల మంత్రి శ్రీ పీలం సిద్ధారెడ్డి అంతకుముందు ఉపప్రశ్నలకు జవాబిస్తూ అన్నారు. నీరడిలో ఒక బరాజ్‌గాట్లలో ఒక బరాజ్ హిరమండంలో రిజర్వాయర్ నిర్మాణం చేయడమూ లేదా అనే విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన అన్నారు. అంతర్ రాష్ట్ర తగాదాలు తీరిపోతే ప్రాజెక్టును త్వరగా అమలుచేసుకోవచ్చునని శ్రీ సిద్ధారెడ్డి అన్నారు.

1969—70లో నయినా చేపట్టగలమని ముఖ్యమంత్రి హామీ యివ్వాలని శ్రీ లచ్చన్న కోరారు. దీనిని గురించి అందరికీ కూలూ పాలంగానే ఉందని ఫలానాకాలంలోగా అని పూర్తిగా దర్యాప్తు జరుగుతున్నదని, అది పూర్తి అయినా యీవ్వడం సాధ్యపడదని ముఖ్యమంత్రి అన్నారు.

చైనా— సోవియట్ సరిహద్దులోని కిర్కిన్‌స్కీ లేకనుంచి చైనా దురాక్రమణదార్లను సోవియట్ సైనికులు తరుముతున్న దృశ్యం.

లోక్‌సభలో నోటీసులేకుండా ప్రధాన సమస్యల ప్రస్తావన

వీలు కల్పిస్తూ ఉపసభాపతి తీర్పు

న్యూఢిల్లీ, మార్చి 21 : మధ్యాహ్నం వెలలంచ్ అనంతరం లోక్ సభ తిరిగి సమావేశమైనప్పుడు, సభ్యులు ముందస్తు నోటీసు లేకుండా దేశంలోను, విదేశాలలోను జరిగే ప్రధాన సంఘటనలను, సమస్యలను గురించి ప్రస్తావించవచ్చు.

ఉపసభాపతి శ్రీ ఆర్. కె. ఖాదిల్కార్ నిన్న ఇచ్చిన ఒక తీర్పువల్ల ప్రశ్నల సమయం అనంతరం ప్రధాన విషయాలను చర్చించేగంట వ్యవధి పొడిగించబడుతుంది. అంటే లూలా సమయంలో అత్యంత ప్రధాన విషయాలను, సమస్యలను సభ్యులు ప్రభుత్వ దృష్టికి, సభ దృష్టికి తేవాలే గాని లూలా విషయాలపై పూర్తి చర్చ జరగదని శ్రీ ఖాదిల్కార్ స్పష్టం చేశారు.

ప్రజా శ్రేయస్సు దృష్ట్యా అత్యవసర విషయాలను సాధారణంగా వాయిదా తీర్మానాల ద్వారా, సాధారణ తీర్మానాల ద్వారా ప్రస్తావిస్తారు. వీటిని సాధారణంగా ఒకగంట వ్యవధిని కేటాయిస్తున్నారు.

అనేక సందర్భాలలో లూలా గంట వ్యవధి అనేక గంటల కాలం పాటు కొనసాగింది. మూడవ లోకసభ ఆఖరు రోజులలో లూలా తరచు సంభవించింది.

1967 మార్చి 27 నుంచి సభ సరిగా 1 గంటకు లంచ్‌కు వాయిదా పడుతోంది. అప్పటి నుంచి ప్రధాన విషయాలను చర్చించే వ్యవధిసరిగా ఒకగంటకు పరిమితమైపోయింది నిన్నటి తీర్పువల్ల లూలా చర్చ లంచ్ తర్వాత కూడా జరిగే వీలు ఏర్పడింది.

మధ్యప్రదేశ్ పరిణామాలను, అంగ్రిలా సంఘటనలను, వ్యవసాయ పనులపుల ధరలనిర్ణయక సంఘ మాజీ నివేదికలను గురించి ప్రస్తావించడానికి సభ్యులకు విస్తృతమైన అవకాశం ఇచ్చినందుకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్యకు, అభ్యంతరం చెప్పగా, ఉపసభాపతి పై విధంగా తీర్పు ఇచ్చారు.

గత రెండు రోజులుగా మధ్యాహ్నం 2 గంటలకు సభలోకి సభాపతి రాగానే ఏదో ఒక సభ్యుడు ఏదో ఒక విషయాన్ని ప్రస్తావిస్తున్నాడంటూ, యిది నిబంధనలకు విరుద్ధము కాదా అని, లూలా విధంగా సమయం వృథా కావలసినదేనా అని మంత్రి అడిగారు.

మంత్రి వ్యాఖ్యానానికి ప్రతిపక్షాలలోని కమ్యూనిస్టు, సోషలిస్టు, జనసంఘం, స్వతంత్ర పార్టీల సభ్యులు తీవ్ర విరసనను తెలియజేశారు.

శ్రీ శివానారాయణ్ (కాం) మాట్లాడుతూ శ్రీ రఘురామయ్యకు పార్లమెంటరీ వ్యవహారాలు కొత్తగనుక, లూలా విషయంలో అయిన సభా ఎతి సలహాను మాత్రమే కోరారన్నారు.

శ్రీ ఎకాశ్ వీర్‌శాస్త్రి (బి. కె. డి) మాట్లాడుతూ లూలాంటి చర్చలకు అనుమతించడంలో ఉపసభాపతి చూపుతున్న అవధానాన్ని ప్రశంసిస్తూ, కాంగ్రెస్, ప్రతిపక్షాల మధ్య ఉద్రేకాలు పెంగకుండా చూడాలన్నారు.

శ్రీ ఖాదిల్కార్ తమ తీర్పులో లూలాపేర్కొన్నారు బయట ఏదయినా ప్రధాన విషయం ఉత్పన్నమైనప్పుడు, సాధారణంగా కొందరు సభ్యులు సభలో దానిని ప్రస్తావించడానికి ప్రయత్నిస్తున్నారు. తరచు నేను అశ్చర్య పడేవాడిని. కొన్ని సందర్భాలలో నోటీసు ఇచ్చారు. అలాంటి నోటీసులన్నీ క్రమబద్ధమైనవీ కాదు. పరిశ్రమలు అనంతరం సభ సమావేశమైనప్పుడు, కొన్ని సమస్యలను ప్రస్తావిస్తున్నారు. కాని ప్రధ [illegible] నేను కళ్లు మూసుకుని ఆడుతున్నా [illegible] లది చర్చగా మారకూడదు. ఈ విషయాలన్నిటిని ప్రభుత్వ దృష్టికి, మంత్రుల దృష్టికి తేవడానికే ప్రస్తావిస్తున్నారు.

యు పి. అసెంబ్లీలో సంఘటన

లోక్‌సభలో సావధాన తీర్మానానికి అనుమతి

న్యూఢిల్లీ, మార్చి 21: కొంతమంది శాసన సభ్యులచేత ఉర్దూలో ప్రమాణస్వీకారం చేయించడానికి ఉత్తరప్రదేశ్ శాసనసభాపతి నిరాకరించడం రాజ్యాంగానికి విరుద్ధమనీ, ఈ విషయంపై గల సావధాన తీర్మానాన్ని చర్చకు తీసుకోవలసిందని నిన్న లోక్‌సభలో కాంగ్రెస్ ప్రతిపక్షాల సభ్యులు కోరారు.

శ్రీ పి. గోపాల్ (జనసంఘ్) ప్రతిపాదించిన తీర్మానాన్ని సభాపతి శ్రీ సంజీవరెడ్డి అనుమతిస్తూ, లూలా విషయంలో సభాపతి తీర్పు ఒక రాష్ట్రశాసన సభ హక్కులకు ఉన్నాయని శ్రీ కె. సూర్యనారాయణ (కాం), శ్రీ కె. ఎ. గుప్తా (జనసం) చెప్పిన అభ్యంతరాలను త్రోసిపుచ్చారు.

ఒక సభాపతి యిచ్చినతీర్పుపై చర్చ జరిగే సమస్యకాదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. ఒక శాసన సభ హక్కులను కూడా దీనిలో ప్రశ్నించడం లేదన్నారు. ఏ సభ్యుడయినా తన మాతృభాషలో ప్రమాణాన్ని తీసుకోవడ [illegible] ఎవరికైన ఒక [illegible] వైనారిటీ [illegible] లలా? దెబ్బలగు [illegible] దేశం [illegible] [illegible] దానికి అవకాశంగల పార్లమెంటు సంప్రదాయాన్ని అనుసరించడానికి ఉత్తరప్రదేశ్ తగు చర్యలను తీసుకోగలదని తెలియజేశారు.

క్రీడారంగం:

జాతీయ ఫుట్‌బాల్ పోటీలు

పంజాబ్‌పై బెంగాల్ గెలుపు

బెంగుళూర్, మార్చి 21. ఇక్కడ జరుగుతున్నజాతీయ ఫుట్‌బాల్ పోటీలో బెంగాల్ జట్టు నిన్న పంజాబ్‌జట్టు పై 4—1 గోలుతో పోడించి సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నది.

ఆట ప్రథమార్థం ముగిసే సమయానికే బెంగాల్ జట్టు 2—1 గోలుల ఆధిక్యత ఉన్నది.

సెమీఫైనల్స్‌లో బెంగాల్ జట్టుకు, మహారాష్ట్ర జట్టుకు పోటీ వుంటుంది.

కిన్యా, భారత్ హాకీపోటీలు

అమృతసర్, మార్చి 21. కిన్యా, భారత్ జట్ల మధ్య ఇక్కడ జరిగిన లీగ్ హాకీ పోటీ డ్రా అయింది. ఏ జట్టూ కూడా గోలు చేయలేదు. ఆటలో భారత జట్టుకు పైచేయి లభించినా కిన్యాజట్టు గోల్‌కీపర్ యితర ఆటగాండ్రు బాగా డిఫెన్స్ ఆడారు.

ఎక్స్-స్టాకుల నుంచి లభించును.
ట్రాన్స్‌ఫార్మ్ ఆయిల్
ఇతర
పవర్ ఆయిల్స్
ఇండస్ట్రియల్ ఆయిల్స్
తయారుచేయువారు
స్పెషల్ ఆయిల్స్ రిఫైనరీ
టాంబే, బొంబాయి
to ISS BSS, ASTM etc.
వెంటనే డెలివరీ యివ్వగలము.
ఈ క్రింది యితర ఆయిల్స్ కూడ లభించును
సిలికాన్ ఆయిల్, హీట్ ట్రాన్స్‌ఫర్ ఆయిల్
ఎలెక్ట్రికల్ ఆయిల్, కటింగ్ ఆయిల్
రిఫ్రిజరేషన్ ఆయిల్స్, హైడ్రాలిక్ ఆయిల్
వైట్ ఆయిల్స్, ఫార్మాస్యూటికల్ ఆయిల్
అగ్రికల్చరల్ స్ప్రే ఆయిల్, కాస్మెటిక్ ఆయిల్
క్వెంచింగ్ ఆయిల్, రోలింగ్‌మిల్ ఆయిల్ మరియు.
మీ అర్డర్ వెంటనే పంపండి.
పవర్ కేబిల్స్ ప్రై. లిమిటెడ్.
24, బ్రెబ్రిన్ రోడ్, బొంబాయి 1.
ఫోన్: 261017, 254593, 257581 & 251157
Cable: INSULAST, Bombay. Telex: 211 [illegible]
పవర్ కేబిల్స్ "రేపటి అభ్యుదయము ఈనాడు నాంది"
ఇండస్ట్రియల్ ఆయిల్స్ * ప్లాస్టిక్ కాంపౌండ్స్ * బ్యాటరీ కేబుల్స్ * వెల్డింగ్ ఎలక్ట్రోడ్స్ * స్టీల్ టైర్స్ * అల్యూమినియం రాడ్స్ * ఎనామిల్ & ఎనామిల్ కండక్టర్స్.

జలుబులు, ఫ్లూతో జబ్బుపడడం నాకు కుదరదు.
అంటున్నారు శ్రీమతి ఎంతెలా పెర్నాండెస్, ఒక ప్రైవేట్ నర్సు.

అనాసిన్
నాకు శీఘ్రంగ నివారణ నిచ్చేటంత శక్తిగలది

అనాసిన్
పిల్లలకు కూడ నమ్మకమైనది
అనాసిన్ శక్తిగలది. ఎందుకంటే త్రవంచమంతటా డాక్టర్లు హెచ్చుగా సిఫారసుచేసే నొప్పినివారణాంశము దానిలో ఎక్కువగా ఉంది. అనాసిన్ ఎంతో నమ్మకమైనది. తిండుకంటే, అది డాక్టరు మందువలె ధైర్యకరిగ పనిచేయడము చేయుచున్నది. అందుచేతనే, యూరప్‌లోని దేశంలో అనాసిన్ ఎక్కువగా నమ్మదగినదిగా నొప్పి నివారిణి. తలనొప్పి, తలపోటు, ఫ్లూ, ఒళ్ళునొప్పులు, పంటినొప్పి, శీఘ్రగతి నొప్పులకు అనాసిన్ తీసుకొంటి.
అనాసిన్ లక్షగల నమ్మకమైన నొప్పి నివారిణి
(Regd. User: Geoffrey Manners & Co. Ltd.)

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad.
Phone: Vijayawada 5667, 5226.

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు స్టీల్ క్రిట్ హౌస్, 4వ ఫ్లోర్, రిన్‌పిరాచా రోడ్, బొంబాయి-1.
మద్రాసు / పోర్టు బ్లయర్
t.s.s. స్టేట్ ఆఫ్ బాంబే
వెళ్లేవారు మద్రాసునుండి పోర్టుబ్లయర్‌కు 21-3-1969 వ తేదీ సా॥ 5 గంటలకు బయలుదేరును.
వారికి యెక్కు యేర్పాటు 21-3-69 తేదీ మ॥ 2 గంటలనుండి వెస్టు క్వే—I నందు ప్రారంభింపబడును
వారు రేవు వదలుటకు 24 గంటలు ముందుగా ప్రయాణీకులు తమ టిక్కెటు తీసుకోవలెను. రవాణా సరకులు 20-3-69 తేదీ మ॥ 12 గంటలలోగా చేరవేయవలెనియు, ఆటు చేయుకున్నయెడల సరకులు రవాణాకు అంగీకరింపబడవనియు గుర్తించుకొనగోరడమైనది. ఇతర వివరములకు:
ఏజెంట్లు:
జే.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో,
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 25756 తంతి: 'SHIPINDIA'
(5 Lines)


చల్లని ఒక గ్లాసు.
NIFS
నీళ్లలో చాలు.
ఒక నిఫస్ బిళ్లనైనా ఇస్తూనే ఒక గ్లాసు నీళ్లని పిలిలో వేయుంది. నమూనాలో చూపు తీసుకు పరీక్షించి కయారవుతుంది
• ఆరంజ్ • పైన్ ఆపిల్ • ద్రాక్ష • మ్యాంగో • కోలా • లెమన్ • రోజ్ • వనిల్లా • లిచ్చి
నిఫస్
మధురపానీయపు టాబ్లెట్స్
తయారు చేయువారు
నిఫస్ ప్రోడక్ట్స్,
డాకోర్, (గుజరాత్) ఇండియా
గణేశ్ ఏజన్సీస్, సుల్తాన్ బజార్, హైదరాబాద్, ఫోన్ 42440

జగన్నాథ చౌదరి సమర్పించు

సూర్యా ఆర్ట్ పిక్చర్స్
పన్నీరు-కన్నీరు
కథ-స్క్రీన్‌ప్లే-నిర్మాత-దర్శకుడు
పిల్లారిశెట్టి జయరామారావు
ESVER
Studio Kala

హైవే డ్రైవర్
ఎంత దూరమైనా ఆగకుండా పోతూనే వుండగలడు
డన్‌లప్ హైవే టైరు విశిష్టమైన ప్రత్యేక పద్ధతిలో తయారుచేయబడినందున ఎంతదూరం ప్రయాణంచేసినా వేడెక్కదు. కాగా మధ్యలో ఆగవలసిన పని వుండదు. అందుచేత ప్రయాణంలో ఆలస్యం జరగదు. అదనపు హెవీ డ్యూటీ కేసింగ్ ఎక్కువ బరువులు తోలడానికి—ఆ విధంగా ప్రతి ట్రిప్పుకు మీకు ఎక్కువ లాభం సమకూర్చడానికి—ఎక్కువసార్లు రీట్రెడ్‌లు చేయడానికి అనువైనది

డన్‌లప్ హైవే
అదనపు హెవీ డ్యూటీ కేసింగ్‌తో
గట్టిదేగాక, నడిచినంతసేపు వేడెక్కకుండా వుండేది.
DGC-44 TEL